ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

శనివారం 8 జూన్ 2024

కిట్లలో.. కిరికిరి



జడ్పీస్కూల్‌లో గోతాలు పగిలి...కిటీల్లోంచి బయటపడిన జగనన్న కిట్లలో భాగమైన బూట్లు సాక్సులు (పాత చిత్రం)

- విద్యా కిట్ల పంపిణీలో భారీ కుంభకోణం
- విద్యార్థులు లేకున్నా అదనంగా కొనుగోలు
- రెండేళ్లుగా పాఠశాలల్లో పెద్దసంఖ్యలో నిల్వలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

గుంటూరు(విద్య), జూన్ 7: జగనన్న విద్యా కిట్లు.. ట్యాబులు.. ఆంగ్ల మాధ్యమం తదితరాలతో పేదలు ఊహించనిరీతిలో వారి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో విద్య అందిస్తున్నామన్నారు. అయితే ఆ పేరుతో పాలకులు, అధికారులు కుంభకోణాలకు తెరతీశారన్న విషయం గురించి మాత్రం నోరుమెదపడంలేదు. విద్యా సంస్కరణలు విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల బాగుకంటే పాలకులకు జేబు నింపేందుకే అన్న విమర్శలు ఉన్నాయి. ఈ కోవలోకి విద్యా కిట్ల పరిస్థితి చేరింది. సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థులు తగ్గిపోతున్నారు. అయితే ఇందుకు అనుగుణంగా విద్యార్థులకు పంపిణీ చేసే కిట్లు కూడా తగ్గించాలి. కానీ అదనపు కిట్లు కొనుగోలు చేసి భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పాఠశాలల్లో పంపిణీ చేయకుండా నిల్వ ఉన్న విద్యాకిట్లే ఇందుకు నిదర్శనం. గతంలో ఇక్కడ పనిచేసిన సమగ్రశిక్ష అధికారి నిర్వాకం కారణంగా లక్షలు విలువ చేసే విద్యాకిట్లు ఇప్పటికీ పంపిణీకి నోచకుండా అనేక పాఠశాలల్లో మగ్గుతున్నాయి. ఇది ఎక్కడో మారుమూల జిల్లాలో అనుకుంటే పొరబడినట్లే. గుంటూరు నగరంలోని అనేక పాఠశాలల్లో విద్యాకిట్లు నిల్వ ఉన్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అధికారి నిర్వాకంపై అప్పట్లో ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకువచ్చినా చర్యలు మాత్రం శూన్యం. తాజాగా నూతన విద్యాసంవత్సరంలో పంపిణీ చేసే కిట్లు ఇప్పటికే మండల స్థాయి స్టాక్ పాయింట్లకు చేరాయి. అయితే వీటి పంపిణీ నిలిపివేయాలని కొత్త ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏటా సగటున 4.71 లక్షల నుంచి 5 లక్షల వరకు విద్యాకిట్లు అవసరం అవుతాయి. అయితే ఏటా ఈ ఇండెంట్‌కు అదనంగా కిట్లు కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగానే ఇప్పటికీ కిట్లు నిల్వ ఉన్నట్లు చెబుతున్నారు. 2021లో కోవిడ్ రెండో దశ విస్తృతంగా ఉన్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలు దాదాపు మూతపడ్డాయి. ఈ సమయంలో జగనన్న విద్యాకిట్లను ప్రభుత్వం సరఫరా చేసింది. వాటిని పాఠశాలల వారీగా పంపిణీ చేయడానికి జిల్లా కేంద్రంలో కొన్ని పాఠశాలల్లో నిల్వ చేశారు. కోవిడ్ తగ్గి పాఠశాలలు క్రమంగా తెరుచుకున్న తర్వాత పంపిణీ చేపట్టారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉన్న పాత కిట్లు మాత్రం ఇప్పటికి పంపిణీ చేయకుండా మూలన పడేశారు. కొత్తగా వచ్చిన కిట్లు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఫలి



పాఠశాల గుదుల్లో గుట్టలుగా నిల్వ చేసిన జగనన్న విద్యాకిట్లు

తంగా రూ.లక్షల ప్రజాధనం బూడిలోపోసిన పన్నీరులా మారుతోంది. రెండేళ్ల క్రితం గుంటూరుకి సమీపంలో ఉన్న ఏటుకూరు జడ్పీ పాఠశాలలోని మూడు గదుల్లో విద్యాకిట్లు నిల్వచేసి ఉంచారు. వాటిని ఇప్పటికీ పంపిణీ చేయకపోవడంతో బూజు దుమ్ముపట్టి పాడైపోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు పాఠశాలకు ఉన్న కిటికీల్లో నుంచి ఎలుకలు దూరి బూట్లు కొరికి వేస్తున్నాయని విద్యార్థులు చెబు తున్నారు. వర్షపునీరుచేరి కిట్లు తడిసిపోయాయి. కొన్ని బూట్లు, సాక్సులు అప



హరణకు గురవుతు న్నాయి. జగనన్న విద్యాకిట్లు పంపిణీ చేసే బాధ్యత తీసుకున్న సమగ్ర శిక్ష యంత్రాగం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణ లున్నాయి.

నివేదికలతో సరి..

అవసరం లేకున్నా అదనపు ఇండెంట్ పెట్టి జగనన్న విద్యా కిట్లు కొనుగోలు చేయించిన అధికారులపై ఇప్పట వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో ఇక్కడ పనిచేసిన సమగ్ర శిక్ష పీవో మేకతోటి వెంకటప్పయ్య అదనపు కిట్లను భారీగా కొనుగోలు చేసి ఏటుకూరు జడ్పీస్కూల్‌లో నిల్వ ఉంచాడు. వీటిపై గుంటూరు కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి విద్యాశాఖ నివేదిక ఇచ్చినా చర్యలు లేవు. ఈ కిట్లు ఇంకా పంపిణీ చేయకుండా గుంటూరులోని ఉర్దూబాలుర ఉన్నత పాఠశాల (పాత బస్టాండ్), స్టాల్‌స్కూల్(నగరంపాలెం), పాతగుంటూరు లోని యాదవ స్కూల్ తదితర ప్రాంతాల్లోని గదుల్లో నిల్వలు ఉన్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక పాఠశాలల్లో విద్యా కిట్లు నిల్వ ఉన్నాయని ఉపాధ్యాయ సంఘా ల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

- కాలంతీరిన ఆర్టీసీ బస్సులతో అగచాట్లు
- షెడ్డులో ఉండాల్సిన బస్సులు రోడ్లపైన..
- ఇప్పటికే మూలకు చేరిన మూడో వంతు సర్వీసులు
- ఐదేళ్లుగా మరమ్మతులు మరిచి ఉన్నవాటితో నెట్టుకొస్తున్న వైనం
- కొత్త ప్రభుత్వంపైనే ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగుల ఆశలు

అవసాన దశలో మూడో వంతు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 13, బాపట్ల జిల్లాలో కలిసిన చీరాల, అద్దంకి డిపోలతో కలిసి మూడు జిల్లాల్లో మొత్తం 15 డిపోలు ఉన్నాయి. వీటి పరిధిలో 1100 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. వీటిలో దాదాపు 300 అద్దె బస్సులు కాగా మిగిలిన 800 బస్సుల్లో 300 కాలం తీరినవే ఉన్నాయి. నిబంధనల మేరకు 12 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన బస్సులను కాలం తీరినవిగా పరిగణిస్తారు. వాటిని నడపడం డ్రైవర్లకు కష్టం, ఆర్థికంగా నష్టమే కాక ప్రయాణికులకు ప్రాణాంతకం. అయినా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 13 నుంచి 15 లక్షల కిలోమీటర్లకు మించి నడిచిన 250 బస్సులను అధికారులు రోడ్ల మీద తిప్పుతున్నారు. ఫలితంగా ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. డొక్కు బస్సులు నడపలేక డ్రైవర్లు, సరైన సమయానికి రాక, ఎక్కడంటే అక్కడ ఆగిపోయి ఇళ్లకు చేరుకోలేక ప్రయాణికులు నరకం చూస్తున్నారు.



ఆర్టీసీ బస్సు దుస్థితి

ప్రయాణం.. ప్రాణాంతకం

మొరాయిస్తూ.. ఎప్పుడు ఎక్కడ ఆగుతాయో తెలియని డొక్కు బస్సులు.. ఫిట్‌నెస్ లోపించిన సర్వీసులు.. గుంతల రోడ్లలోపడి టైర్లు ఊడిపోయే రథ చక్రాలతో ఆర్టీసీ ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. ఒకప్పుడు సురక్షిత ప్రయాణం అంటే ఆర్టీసీ. అయితే ప్రస్తుతం దానికి భిన్నంగా ఆర్టీసీ ప్రయాణమంటేనే ప్రయాణికులు వణికి పోతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఏపీఎస్ఆర్టీసీ ఉండగా.. ప్రభుత్వంలో విలీ నం తర్వాత పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. చార్జీలను విపరీతంగా పెం చేసినా సరైన బస్సులు లేక ప్రయాణికులు తప్పనిసరి పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. గతంలో ఎప్పటికప్పుడు బస్సులకు మరమ్మతులు చేయడం.. కొత్తవాటిని కొనుగోలు చేసి ప్రయాణికుల ఆదరణ పొందేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నించేవారు. అయితే విలీనం తర్వాత మరమ్మతులు, కొత్త సర్వీసుల విషయమే మరిచిపోయారు. దీంతో ఆర్టీసీ ప్రయాణం అంటే గాలిలో దీపంలా మారింది. కనీస వసతులు లేని, కాలం తీరిన బస్సులతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. గమ్యం చేరే వరకూ గడగడలాడుతున్నారు. గమ్యం చేరితే హమ్మయ్య.. అనుకుంటున్నారు.

గుంటూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): 'ఆర్టీసీ ప్రయాణం సురక్షితం.. సుఖవంతం' అనేది ఒకప్పటి మాట! నేడది నీటి మూటగా మారిపోయింది. కాలం చెల్లిన బస్సులు, గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. గమ్యం చేరడం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారిపోయే దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని అతిపెద్ద ఆర్టీసీ డివిజన్లలో గుంటూరు డివిజన్ ఒకటి. ఇక్కడ నుంచి రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, కుప్పం, మదనపల్లె, అనంతపురం, శ్రీశైలం, రాజమండ్రి సహా రాష్ట్రం నలుమూలలకు బస్సులు నడుస్తుంటాయి. హైదరాబాదు, బెంగళూరుకు కూడా బస్సులు నడుస్తుంటాయి. గుంటూరు రీజనల్ కార్యాలయం పరిధిలో ప్రతి రోజూ నాలుగున్నర లక్షల కిలో మీటర్ల మేర బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి.

గుంతల రోడ్లతో దెబ్బతిన్న బస్సులు

గడిచిన ఐదేళ్లలో ఆర్టీసీ బస్సుల పరి స్థితి మరింత అ ధ్వానంగా త యా రైంది. రహదారులను



అద్దాలు కూడా లేని బస్సు

ప్రభు త్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రోడ్లన్నీ గుంత లమయంగా మారిపోయాయి. కొన్ని చోట్ల రోడ్డు ఆనవాలు కూడా లేనంతగా ధ్వంసమైపోయాయి. ఆ రోడ్లపై ప్రయాణించడంతో బస్సులన్నీ షెడ్డు దారి పట్టాయి. తాత్కాలిక మరమ్మతులతో వాటిని తిరిగి రోడ్ల మీదకు తెచ్చి అధికారులు సరిపెడు తున్నారు. దీనికి తోడు గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ, అధికార వైసీపీ కార్యకలాపాలకు ఆర్టీసీ బస్సు లను ఇష్టారాజ్యంగా వాడుకున్నారు. ముఖ్యమంత్రి మీటింగుల సందర్భంగా ఫిట్‌నెస్ లేని బస్సులనే వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలకు కూడా తరలించుకుపోయారు. ఆ క్రమంలో బస్సులు మరింత ఘోరంగా దెబ్బతిన్నాయి. పట్టుమని పది కిలో మీటర్లు కూడా ఏ ఆటంకం లేకుండా బస్సులు నడుస్తాయన్న నమ్మకం కూడా లేని పరిస్థితి ఏర్పడింది.

విలీనంతోనే చిక్కు?

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నారు అనగానే అందరూ ఎంతో సంతోషించారు. ఆర్టీసీ తలరాత మారుతుందని అటు ప్రయాణికులతో పాటు ఇటు ఉద్యోగులు ఆశించారు. కానీ పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఆర్టీసీ కార్పొరేషన్‌గా ఉన్న సమయంలో అధికారులకు కొంత స్వతంత్రత ఉండేది. బస్సుల పరిస్థితి, ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రతి ఏటా అవసరాన్ని బట్టి కొత్త బస్సులు కొనడమో, అద్దెకు తీసుకోవడమో జరుగుతుండేది. విలీనం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మూడేళ్లుగా ప్రభుత్వం కొత్త బస్సుల ఊసే ఎత్తలేదు. పరిస్థితి మరీ దిగజారిపోయి ప్రయాణికుల నుంచి ఒత్తిడి పెరగడంతో కిందటేడాది ఉమ్మడి జిల్లాలో 100 అద్దె బస్సులు ఏర్పాటు చేసేందుకు అధికారులు పూనుకున్నారు. అది టెండర్ దశను దాటలేకపోయింది. డిపోకు ఒకటి రెండు బస్సులు రీ ప్లేస్‌మెంటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. కొత్త బస్సుల ఊసేలేకపోవడంతో అటు ఉద్యోగులకు తిప్పలు, ఇటు ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు.

● స్పేర్ పార్టులకూ తప్పని తిప్పలు

కార్పొరేషన్‌గా ఉన్న సమయంలో స్పేర్‌పార్టులు, పనిముట్లు ఆర్టీసీ సిద్ధంగా ఉంచుకునేది. మెకానికల్ అవసరాల కోసం కొంత నిధిని కార్పొరేషన్ ముందుగానే కేటాయించేది. విలీనం తర్వాత ప్రతి చిన్న అవసరానికి అధికారులు ప్రభుత్వం వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్లు, స్ప్రింగులు ఇతర స్పేర్‌పార్టులు కూడా లేని పరిస్థితి చాలా డిపోల్లో కనిపిస్తోంది. దీంతో పాత బస్సుల నుంచి స్పేర్‌పార్టులు వేరు చేయడం, రెండు బస్సులు షెడ్డుకు వస్తే ఒకదానివి తీసి ఇంకోదానికి వేసి బస్సును సిద్ధం చేస్తున్నారు. ఫలితంగా సర్వీసుల సంఖ్య కూడా తగ్గుతోందని ఉద్యోగులు చెబుతున్నారు. దీనికి తోడు డొక్కు బస్సులన్న విషయాన్ని పక్కకుపెట్టి అధికారులు మైలేజీ పెంచాలని ఉద్యోగులపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నట్లు వారు వాపోతున్నారు. తక్షణం బస్సుల సంఖ్య పెంచకపోతే పరిస్థితి దిగజారుతుందని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. కాగా ప్రభుత్వం మార డంతో ఆర్టీసీ కష్టాలు కొంతైనా తీరకపోతాయా అని ఉద్యోగులు, అధికారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

రూ.3.69 కోట్లు స్వాహా

- మున్సిపాల్టీ సొమ్ము మింగేశారు
- 41 మంది పేర్లతో అడ్డగోలుగా దోచేశారు
- ఐదేళ్లుగా కాంట్రాక్టరు.. కాంట్రాక్ట్ ఉద్యోగి ఒకరే
- కాంట్రాక్టు ఉద్యోగుల పేరిట వైసీపీ కార్యకర్తలకు జీతాలు

నరసరావుపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో అక్రమాలకు అంతే లేకుండా పోయాయి. అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి అందినకాడికి దోచుకున్నారు. నరసరావుపేట మున్సిపాల్టీలో చోటు చేసుకున్న ఆర్థిక అక్రమాలు ఒక్కొటి వెలుగులోకి వస్తున్నాయి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్ట్ ఉద్యోగుల అవతారమెత్తి ప్రజాధనాన్ని జేబులో వేసుకున్నారు. ఇంజనీరింగ్, పారిశుధ్య, ప్రణాళికా విభాగంలో వైసీపీ నేతలు, కార్యకర్తలను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పేర్లు నమోదు చేశారు. అయితే వారెవ్వరూ విధులకు రారు. కొందరు పార్టీ కార్యక్రమాలు, మరికొందరు సొంత పనులు చేసుకుంటారు. అయితే వీరంతా విధులకు హాజరు అవుతున్నట్లు హాజరు నమోదు చేస్తారు. నెల తిరిగే సరికి ఠంచన్‌గా వారికి జీతాలు చెల్లిస్తారు. ఇలా 41 మంది వైసీపీ శ్రేణులు పని చేయకుండానే మున్సిపాల్టీ నుంచి అప్పనంగా జీతాలు తీసుకుంటూ జల్సా చేశారు. వీరికి అధికారులు కొమ్ముకాశారు. ఈ స్కాంలో ఓ అధికారి చక్రం తిప్పారని సమాచారం. తాజాగా ప్రభుత్వం మారడంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో జరిగిన నిధుల స్వాహా వెలుగుచూసింది. సదరు వ్యక్తుల జాబితా మున్సిపల్ కార్యాలయం నుంచి బయటకు వచ్చింది. 41 మంది పేరుతో రూ.3.69 కోట్లు స్వాహా చేసిన వైనం వెలుగు చూడటంతో అక్రమార్కులు ఖంగుతిన్నారు. జాబితా బయటకు ఎలా వచ్చిందని, ఏ ఉద్యోగి ఇచ్చాడని వారు విచారిస్తున్నారు. ఓ ఉద్యోగిపై సుదీర్ఘ కాలం ఇక్కడ పని చేసిన ఓ అధికారి మండిపడ్డట్టు సమాచారం.



● ప్రశ్నించిన అధికారులపై వేటు

నాటి అధికార పార్టీ నేతలు సాగించిన ఈ దందాను ప్రశ్నించిన కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్లను బదిలీ చేశారు. తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో అధికార పార్టీ నేతలు జేబు సంస్థగా మున్సిపాల్టీని వాడుకున్నారు. పని చేయకుండా జీతాలు ఎలా చెల్లిస్తామని ప్రశ్నించిన కమిషనర్, ఇంజనీర్లు 12 మందిని బదిలీ చేయించిన అధికార పార్టీ నేతలు అక్రమాలను అప్రతిహతంగా కొనసాగించారు. ఐదేళ్లలో ఆరుగురు కమిషనర్లను బదిలీ చేయించి వైసీపీ నేతలు అరుదైన రికార్డును సృష్టించారు. నేతల అక్రమాలకు ఊతం ఇచ్చిన ఓ అధికారికి మాత్రం పూర్తి కాలం పనిచేసే అవకాశం కల్పించారు.

జీతం మున్సిపాల్టీలో.. పని అధికారుల ఇళ్లలో

వైసీపీ నేతలు మున్సిపాల్టీని జేబు సంస్థగా వాడుకుని ప్రజాధనాన్ని దోచుకోగా.. పలువురు ఉన్నతాధికారులు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడ్డారు. పల్నాడు జిల్లా ఏర్పాటు చేసిన నాటి నుంచి ఉన్నతాధికారులు మున్సిపల్ కార్మికుల చేత వారి ఇళ్లలో ఊడిగం చేయించుకుం టున్నారు. ఇలా 40 మంది కార్మికులు మున్సిపాల్టీలో హాజరు వేయించుకుని పారిశుధ్య పనులను గాలికి వదిలేసి ఉన్నతాధికారులు ఇళ్లలో పనులకు వెళుతున్నారు. ఓ ఉన్నతాధికారి ఇంట్లో దాదాపు 15 మంది కార్మికులు పని చేస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. మరో జిల్లా స్థాయి ఉన్నతాధికారి ఇంట్లో ఐదుగురు.. ఇక్కడి నుంచి బదిలీ అయిన డివిజన్ స్థాయి అధికారి ఇంట్లో ఇద్దరు, మరో డివిజన్ స్థాయి అధికారి ఇంట్లో నలుగురు, జిల్లా కార్యాలయంలో ఐదుగురు కార్మికులు, ఓ రాజకీయ నేత ఇంట్లో ఐదుగురు ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారు. మున్సిపల్ అధికా రుల ఇళ్లలో మరి కొందరు పనిచేస్తు న్నారు. ఉన్నవారి లో 40 మంది వరకు విధులకు గైర్హాజరుతో పారిశుధ్య పనులు కుంటుపడుతుండటంతో పట్టణంలో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఉన్నతాధికారులు వారిళ్లలో వారు జీతాలు చెల్లించి పనులకు నియమించు కోవాలి. లేదా ప్రభుత్వం చెల్లించే సొమ్ముతో పనులకు కార్మికులను నియమించు కోవాలి. ఈ రెండింటిని వది లేసి మున్సిపల్ కార్మికులను అక్రమంగా వినియోగించుకోవడం దారుణమన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అక్రమాలకు పాల్పడు తుండటం గమ నార్హం. అధికారుల ఇళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు మున్సి పాల్టీ రూ.8.40 లక్షలు వేతనం చెల్లి స్తోంది. అంటే దాదాపు ఏడాదికి రూ.కోటి వరకు అధికారుల ఇళ్లల్లో పనులు చేసే కార్మికుల కు చెల్లిస్తుం డటం గమనార్హం.



రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలు



● శుక్రవారం తాడేపల్లిలో చంద్రబాబునాయుడు, భువనేశ్వరిలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజినేయులు, ఆయన సతీమణి లీలావతి శుభాకాంక్షలు తెలిపారు.

దుకాణాలు తెరుచుకోవచ్చు

అవసరమైన ప్రాంతాల్లోనే 144 సెక్షన్ ● కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ, ఎస్పీ మాలికాగార్గ్

నరసరావుపేట, జూన్ 7: జిల్లాలో దుకాణాలు తెరుచుకోవచ్చు.. ఎటువంటి ఆంక్షలు లేవు.. అని కలెక్టర్ శ్రీకేష్‌బాలాజీ లత్కర్, ఎస్పీ మాలికాగార్గ్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ర్యాలీలు, సభలకు అనుమతిలేదని, అవసరమైన చోట్ల 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు. ముందస్తు చర్యలతో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సందర్భంగా 164 కేసులు నమోదు చేసి, 1338 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మిగిలిన వారిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. కౌంటింగ్ తర్వాత జరిగిన చిన్న చిన్న సంఘటలకు సంబంధించి 46 కేసులు నమోదు చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశా మన్నారు. సమస్యాత్మక గ్రామల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తామ న్నారు. శాంతి కమిటీలను నియ మిస్తున్నామన్నారు. పోలింగ్ సంఘటనల నేపథ్యంలో వచ్చిన చెడ్డ పేరును అధిగమించామని తెలిపారు. ఇప్పుడు జిల్లాకు మంచి పేరు వచ్చిందని ఎన్నికల సంఘం కూడా అభినందించిందని చెప్పారు. సమావేశంలో జేసీ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ, ఎస్పీ మాలికాగార్గ్

దిక్సూచి
DIKSUCHI

సిడాక్‌లో పీజీ డిప్లొమాలు

పుణెలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సిడాక్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా(పీజీ డిప్లొమా) ఆగస్టు సెషన్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇవి 24 వారాల వ్యవధి గల ఫుల్ టైం ప్రోగ్రామ్‌లు. సంస్థ నిర్దేశించిన మేరకు కోర్సులను ఆన్‌లైన్/ఫిజికల్ మోడ్‌లో నిర్వహిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా థియరీ సెషన్స్, ల్యాబ్ సెషన్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు ఉంటాయి. వీటిని సి-డాక్, ఐసీటీ సంస్థలకు చెందిన నిపుణులు నిర్వహిస్తారు. ఆప్టిట్యూడ్, కమ్యూనికేషన్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది. సంస్థ నిర్వహించే కామన్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ సౌకర్యం ఉంది. హైదరాబాద్ సెంటర్లో మహిళలకు మాత్రమే హాస్టల్ అందుబాటులో ఉంది.

కోర్సులు

- పీజీ డిప్లొమా ఇన్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (పీజీ-డీఏసీ)
- పీజీ డిప్లొమా ఇన్ బిగ్ డేటా అనలిటిక్స్(పీజీ-డీబీడీఏ)
- పీజీ డిప్లొమా ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్ (పీజీ-డీఈఎస్‌డీ)
- పీజీ డిప్లొమా ఇన్ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ(పీజీ-డీఐటీఐఎస్ఎస్)
- పీజీ డిప్లొమా ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (పీజీ-డీఏఐ)
- పీజీ డిప్లొమా ఇన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(పీజీ-డీఐఓటీ)
- పీజీ డిప్లొమా ఇన్ వీఎల్ఎస్ఐ డిజైన్(పీజీ-డీవీఎల్ఎస్ఐ)
- పీజీ డిప్లొమా ఇన్ మొబైల్ కంప్యూటింగ్(పీజీ-డీఎంసీ)
- పీజీ డిప్లొమా ఇన్ అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్(పీజీ-డీఏఎస్ఎస్‌డీ)
- పీజీ డిప్లొమా ఇన్ రోబోటిక్స్ అండ్ అలైడ్ టెక్నాలజీస్(పీజీ-డీఆర్ఏటీ)
- పీజీ డిప్లొమా ఇన్ హెచ్‌పీసీ సిస్టం అడ్మినిస్ట్రేషన్(పీజీ-డీహెచ్‌పీసీఎస్ఏ)
- పీజీ డిప్లొమా ఇన్ ఫిన్‌టెక్ అండ్ బ్లాక్ చెయిన్ డెవలప్‌మెంట్(పీజీ-డీఎఫ్‌బీడీ)
- పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఫోరెన్సిక్స్(పీజీ-డీసీఎస్ఎఫ్)
- పీజీ డిప్లొమా ఇన్ అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్(పీజీ-డీయూఏఎస్‌పీ)

ట్రెయినింగ్ సెంటర్లు: హైదరాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఇండోర్, గువహటి, జైపూర్, కరాడ్, కొచ్చి, కోల్‌కతా, ముంబై, నవీ ముంబై, నాగ్‌పూర్, నాసిక్, న్యూఢిల్లీ, నోయిడా, పట్నా, పుణె, సిల్చార్, తిరువనంతపురం.



సీట్ల వివరాలు: హైదరాబాద్ సెంటర్లో మొత్తం 540 సీట్లు ఉన్నాయి. అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ 140, బిగ్ డేటా అనలిటిక్స్‌లో 60, ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్ 120, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ 40, వీఎల్ఎస్ఐ డిజైన్ 40, అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ 80 సీట్లు, అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్ 60 సీట్లు ఉన్నాయి. ఈ కోర్సులను ఫిజికల్ మోడ్‌లో నిర్వహిస్తారు.

- ఇతర సెంటర్లలోని కోర్సులు, సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

హైదరాబాద్ సెంటర్ కోర్సుల అర్హత వివరాలు: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఐటీ/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/టెలి కమ్యూనికేషన్స్/ఎలక్ట్రికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు; కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో ఎమ్మెస్సీ/ఎంఎస్ పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెం ట్ కోర్సుకు ఎంసీఏ ఉత్తీర్ణులు; అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ కోర్సులకు ఏదేని ఇంజనీరింగ్ డిగ్రీ/ఎంసీఏ/ఎంసీఎం/డిగ్రీ(ఐటీ/కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్)/పీజీ (ఫిజిక్స్/మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్/మేనేజ్‌మెంట్) పూర్తిచేసినవారు; ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ కోర్సుకు పీజీ(మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్)/ఎంసీఏ ఉత్తీర్ణులు; అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్‌కు ఏదేని ఇంజనీరింగ్ డిగ్రీ/ఎంసీఏ/ఎంసీఎం/పీజీ డిగ్రీ(ఫిజిక్స్/మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్) / డిగ్రీ(ఐటీ/కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్)తోపాటు పీజీ(మేనేజ్‌మెంట్) పూర్తిచేసినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. డిగ్రీ/పీజీ స్థాయిలో కనీసం 55 శాతం మార్కులు ఉండాలి. అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కోర్సుకు మాత్రం 50 శాతం మార్కులు చాలు.

సిడాక్ కామన్ అడ్మిషన్ టెస్ట్ వివరాలు: ఇందులో ఎ, బి, సి అనే మూడు సెక్షన్‌లు ఉంటాయి. ఒక్కో సెక్షన్‌కు పరీక్ష సమయం గంట. ప్రతి సెక్షన్‌లో 50 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలన్నీ ఆంగ్ల మాధ్యమంలో ఉంటాయి. 'ఎ' సెక్షన్‌లో ఇంగ్లీష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, కంప్యూటర్ ఫండమెంటల్స్-ప్రోగ్రామింగ్ అంశాల నుంచి; 'బి' సెక్షన్‌లో సీ-ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, ఆబ్జెక్ట్ ఓరియంటెడ్ ప్రోగ్రామింగ్ కాన్సెప్ట్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, నెట్‌వర్కింగ్, బిగ్ డేటా & ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశాల నుంచి; 'సి' సెక్షన్‌లో కంప్యూటర్ ఆర్కిటెక్చర్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రో ప్రాసెసర్స్ అంశాలనుంచి ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు నిర్దేశించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, వీఎల్ఎస్ఐ డిజైన్ కోర్సులకు అన్ని సెక్షన్‌ల పేపర్లు; మిగిలిన కోర్సులకు 'ఎ', 'బి' సెక్షన్‌ల పేపర్లు రాయాల్సి ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** 'ఎ' సెక్షన్ + 'బి' సెక్షన్ పేపర్లకు రూ.1550; 'ఎ' సెక్షన్ + 'బి' సెక్షన్ + 'సి' సెక్షన్ పేపర్లకు రూ.1750
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** జూలై 2 నుంచి 6 వరకు
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విజయవాడ
- **సిడాక్ కామన్ అడ్మిషన్ టెస్ట్ తేదీలు:** జూలై 6, 7
- **పీజీ డిప్లొమా కోర్సులు ప్రారంభం:** ఆగస్టు 29 నుంచి
- **వెబ్‌సైట్:** www.cdac.in

బాసర ఆర్‌జీయూకేటీలో ఇంటిగ్రేటెడ్ బీటెక్

నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్‌జీయూకేటీ)- ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ విద్యార్థుల కోసం 85 శాతం సీట్లు ప్రత్యేకించారు. మిగిలిన సీట్లకు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు పోటీపడవచ్చు. ఇతర రాష్ట్రాల విద్యార్థుల కోసం గ్లోబల్ కేటగిరీ కింద అదనంగా అయిదు శాతం సూపర్ న్యూమరీ సీట్లు; విదేశీ విద్యార్థుల కోసం రెండు శాతం సూపర్ న్యూమరీ సీట్లు నిర్దేశించారు. పదోతరగతిలో సాధించిన మెరిట్ గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జీపీఏ), రిజర్వేషన్ నిబంధనలు, కౌన్సెలింగ్ ప్రకారం అడ్మిషన్స్ ఇస్తారు. జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలలు సహా నాన్ రెసిడెన్షియల్ గవర్నమెంట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులకు నిబంధనల ప్రకారం వెయిటేజీ ఇస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు: మొదటి రెండేళ్లు ప్రీ యూనివర్సిటీ కోర్సు ఉంటుంది. ఇందులో మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్జెక్టులు ఉంటాయి. తరవాత నాలుగేళ్లపాటు బీటెక్ కోర్సు ఉంటుంది. ఇందులో కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెటీరియల్స్ సైన్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఒకదాన్ని ఎంచుకోవాలి. మైనర్ సబ్జెక్టు కింద బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్ మేథమెటిక్స్ సోషల్ సైన్సెస్, స్టాటిస్టిక్స్‌లలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

అర్హత: తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పాఠశాల నుంచి పదోతరగతి/ తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్ఐఓఎస్/టీఓఎస్ఎస్/ఏపీఓఎస్ఎస్/సీబీ ఎస్ఈ/ఐసీఎస్ఈ అభ్యర్థులు కూడా అర్హులే. సప్లిమెంటరీ అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు. విద్యార్థుల వయసు 2024 జూన్ 1 నాటికి 18 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను 21 ఏళ్ల వరకు అనుమతిస్తారు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.500; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.450; ఇతర రాష్ట్రాల విద్యార్థులకు రూ.1500; గ్లోబల్ కేటగిరీలో మిగిలిన సీట్లకు పోటీ పడే విద్యార్థులకు రూ.1500; విదేశీ విద్యార్థులకు 100 యూఎస్ డాలర్లు
- **చివరి తేదీ:** జూన్ 22
- **వెబ్‌సైట్:** www.rgukt.ac.in

గ్రామీణ బ్యాంకుల్లో ఆఫీసర్, ఆఫీస్ అసిస్టెంట్స్

వివిధ రీజనల్ రూరల్ బ్యాంకు(ఆర్ఆర్‌బీ)ల్లో కింద పేర్కొన్న గ్రూప్-ఎ-ఆఫీసర్ (స్కేల్-1, 2, 3), గ్రూప్ బి-ఆఫీస్ అసిస్టెంట్(మల్టీపర్పస్) పోస్టుల భర్తీకి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది.

గ్రామీణ బ్యాంకులు: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, కర్ణాటక గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, విదర్భ కొంకణ్ గ్రామీణ బ్యాంక్.

- ఆఫీస్ అసిస్టెంట్(మల్టీపర్పస్): **5,585,** ఆఫీసర్ స్కేల్-1: **3499,** ఆఫీసర్ స్కేల్-2(అగ్రికల్చర్ ఆఫీసర్): **70,** ఆఫీసర్ స్కేల్-2(లా): **30,** ఆఫీసర్ స్కేల్-2(సీఏ): **60,** ఆఫీసర్ స్కేల్-2(ఐటీ): **94,** ఆఫీసర్ స్కేల్-2(జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్): **496,** ఆఫీసర్ స్కేల్-2(మార్కెటింగ్ ఆఫీసర్): **11,** ఆఫీసర్ స్కేల్-2(ట్రెజరీ మేనేజర్): **21,** ఆఫీసర్ స్కేల్-3: **129**

Institute of Banking Personnel Selection

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ, సీఏ, ఎంబీఏ ఉత్తీర్ణులై ఉండాలి.


ఎంపిక ప్రక్రియ: పోస్టును అనుసరించి ప్రిలిమ్స్ రాత పరీక్ష, మెయిన్స్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉంటుంది.

దరఖాస్తు రుసుము: ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు రూ.175; మిగతా వారందరికీ రూ.850.

పరీక్ష కేంద్రాలు: అనంతపురం, గుంటూరు/విజయవాడ, కాకినాడ, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్/సికింద్రాబాద్, కరీంనగర్.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: జూన్ 27 **వెబ్‌సైట్:** www.ibps.in/

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/e5Os0fLలో చదవండి.







టాలీవుడ్ అగ్ర నిర్మాత సి. అశ్వనీదత్ శుక్రవారం విజయవాడలో తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు దేశం ఘన విజయం అందుకున్న సందర్భంగా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపారు. టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ శుక్రవారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిశారు. మంగళగిరి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. నిఖిల్ మామయ్య, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు నిఖిల్ నటరాజ ప్రతిమను బహూకరించారు.



హిందూపురం ఎమ్మెల్యేగా వరుసగా మూడోసారి గెలుపొందిన నందమూరి బాలకృష్ణను టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులు కలసి అభినందనలు తెలిపారు. దర్శకుడు గోపీచంద్ మలినేని, బాబీ, అనిల్ రావిపూడి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ తదితరులు బాలకృష్ణను కలసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

తమ్ముడూ... నిన్ను చూసి గర్విస్తున్నా





తమిళ హీరో, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్‌హాసన్ జనసేనాని పవన్ కల్యాణ్‌ను అభినందనల్లో ముంచెత్తారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయాన్ని అందుకున్న సందర్భంగా 'నిన్ను చూసి గర్వపడుతున్నాను తమ్ముడూ అంటూ' పవన్‌పై ప్రశంసలు కురిపించారు. శుక్రవారం ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా పవన్ విజయంపై స్పందించారు. పవన్ కల్యాణ్ ముున్ముందు తన రాజకీయ జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఈ ప్రయాణంలో విజయం సాధించాలి, ప్రజల ఆశలు, ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చాలి అని ఆకాంక్షించారు.

మళ్లీ వస్తున్న ఉపేంద్ర 'ఏ'



కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో 'ఏ' కు ప్రత్యేక స్థానం ఉంది. 26 ఏళ్ల క్రితం విడుదలైన ఈ చిత్రం అప్పట్లో ఓ కల్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులు నెలకొల్పింది. త్వరలో ఈచిత్రం మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై 'ఏ' చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 21న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాత లింగం యాదవ్ తెలిపారు. ఈ చిత్రంలో చాందినీ కథానాయికగా నటించారు.


ఇకపై ట్రోల్ చేయకండి

నటుడు ఉపేంద్ర ఆగ్రహం

'నన్ను మేధావి అంటూ ఇకపై ఎవరూ ట్రోల్ చేయకండి' అని ఉపేంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి, అన్నింటా విజయం సాధించింది. దీంతో పవన్ కల్యాణ్‌తో ఉపేంద్రను పోలుస్తూ సోషల్ మీడియాలో పలువురు ట్రోల్ చేస్తున్నారు. ఉపేంద్ర 'ఉత్తమ ప్రజాకీయ పార్టీ'ని ఏర్పాటు చేసి పోటీ చేసినా ఒక్కచోటా గెలవలేకపోయారు. దీంతో ఆయనపై ట్రోల్స్ పెరిగాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఉపేంద్ర స్పందించారు. తన గెలుపోటముల గురించి సుదీర్ఘంగా ఆలోచిస్తున్నానని, తాను గెలవాలనుకున్నప్పుడు ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరి విజయం సాధిస్తానని పేర్కొన్నారు. తన రాజకీయ పార్టీ 'ప్రజాకీయ' సిద్ధాంతాలు ప్రజలకు అర్థం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

\- బెంగళూరు (ఆంధ్రజ్యోతి)

యుద్ధానికి సిద్ధం!



ప్రభాస్ హీరోగా నటిస్తున్న భారీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' ట్రైలర్ ఈ నెల 10న విడుదల కానుంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాలో అశ్వత్థామగా నటిస్తున్న అమితాబ్ బచ్చన్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో నెమావార్‌లోని నర్మదా ఘాట్ దగ్గర ఏర్పాటు చేసిన ఓ మ్యాసివ్ ప్రొజెక్షన్ ద్వారా అమితాబ్ పాత్రను పరిచయం చేశారు. ఇప్పటికీ అశ్వత్థామ నర్మదా మైదానంలో నడుస్తాడనే నమ్మకం ఉండడంతో నర్మాదా ఘాట్‌లో అమితాబ్ లుక్‌ను విడుదల చేయం ప్రాధాన్యం సంతరించుకుంది. యుద్ధభూమి మధ్యలో నిలబడి ఓ అస్త్రాన్ని పట్టుకుని యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు అమితాబ్ కనిపించారు. ఆయన నుదిటిపై ఉన్న రత్నం మెరుస్తోంది. ఆయన వెనుక ఓ భారీ వాహనం ఉంది, అలాగే ఆయన ముందు కొంతమంది వ్యక్తులు నేలపై పడి ఉన్నారు. ఈ నెల 27న విడుదల కానున్న 'కల్కి' చిత్రంలో కమల్‌హాసన్, దీపికా పదుకొణే, దిశా పటానీ ముఖ్య పాత్రలు పోషించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/5tAR3Wo
లో చదవండి.

'కిక్కు'.. దించుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలోని సున్న పోలీసులకు సమాచారం అదించారు. వారు స్పందించకపోవడంతో సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఆయన కథనం ప్రకారం... గురువారం ప్రసాదంపాడు ప్రాంతంలో ఉన్న ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ముందు నుంచి శివకృష్ణ స్నేహితుడితో కలిసి వాహనంలో వెళుతున్నారు. అక్కడ ఆగిఉన్న ఏపీ 39 ఎన్‌క్యూ 6666 నంబరు గల కారులో కొన్ని ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను ఎక్కిస్తుండటం గమనించారు. తన స్నేహితుడితో కలిసి కొంత దూరం వాహనాన్ని వెంబడించారు. ఆ తర్వాత... ఫైళ్లు తీసుకెళ్లిన వ్యక్తి వాసుదేవ రెడ్డి అని తెలుసుకుని, సున్న పోలీసులకు తెలియజేశారు. వారు పట్టించుకోక పోవడంతో మంగళగిరి సీఐడీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం డీఎస్పీ శ్రీనివాసరావు ఎఫ్ఐఆర్(17/2024) నమోదు చేశారు. ఐపీసీ 427, 397, రెడ్ విత్ 120(బి) కింద కేసు పెట్టారు. దర్యాప్తునకు ముగ్గురు సీఐల నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దించారు.

హైదరాబాద్‌లో సోదాలు...

హైదరాబాద్ నార్సింగిలోని పౌలోమీ గేటెడ్ టౌన్‌షిప్‌లో ఉంటున్న వాసుదేవరెడ్డి నివాసానికి సీఐడీ బృందం వెళ్లింది. 12 మంది సభ్యుల బృందం శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు జరిపింది. ముఖ్యమైన డాక్యుమెంట్లు, ఫైళ్లు, హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకుంది. వాసుదేవ రెడ్డిని ప్రశ్నించి కీలక సమాచారాన్ని సేకరించినట్లు తెలిసింది. మద్యంషాపుల్లో డిమాండ్ ఉన్న కొన్ని మద్యం కంపెనీలకు ఆర్డర్లు ఎందుకు ఆపేశారు.. పేరుకూడా వినని కొన్ని కంపెనీల మద్యాన్ని భారీ ధరలకు ఎవరి ఆదేశాల మేరకు విక్రయించారని ఆరా తీశారు.

డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి...

తెలంగాణకు చెందిన వాసుదేవ రెడ్డి రైల్వేలో ఐఆర్‌టీఎస్ అధికారి. అనంతపురం జిల్లా గుంతకల్లులో పనిచేస్తూ వైసీపీ నేతలతో సంబంధాలు పెంచుకున్నారు. జగన్ ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డితో సాన్నిహిత్యం బాగా పెరిగింది. 2019లో ఏపీలో వైసీపీ అధికారంలోకి రాగానే ఏపీకి డిప్యుటేషన్‌పై వచ్చారు. ఆయనకు జగన్ బేవరేజెస్ కార్పొరేషన్ అప్పగించారు. ఎన్నికల సమయంలో వాసుదేవరెడ్డి వైసీపీ నేతలకు పూర్తిస్థాయిలో మద్యం అందుబాటులో ఉంచారు. డిపోల నుంచే ట్రక్కుల్లో రవాణా చేయించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ప్రతిపక్షాలు ఫిర్యాదు చేశాయి. దీంతో ఆయనను ఈసీ పదవి నుంచి తప్పించింది. వాసుదేవరెడ్డి మామ మారెళ్ల పుల్లారెడ్డి. ఆయన... వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు వియ్యంకుడు. ఆయన స్వగ్రామమైన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వాసుదేవ రెడ్డి అక్రమార్జనలో కొంత భాగం ఇక్కడ భూములపై పెట్టుబడి పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. 2022 సెప్టెంబరులో వాసుదేవరెడ్డి భారీగా భూములు కొన్నట్లు సమాచారం. సుమారు 40 ఎకరాల భూమిని తన మామ నుంచి గిఫ్ట్ డీడ్ రూపంలో పొందారు. ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో సుమారు 25 ఎకరాల భూమిని పుల్లారెడ్డి కొనుగోలు చేశారు. సీఐడీ దీనిపైనా దృష్టి సారించే అవకాశముంది.

మద్యం స్కాం రూ.5వేల కోట్లు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వం మద్యం అమ్మకాల్లో భారీ కుంభకోణానికి పాల్పడింది. ప్రజల కోసం ప్రభుత్వ మద్యం షాపులు అని చెప్పి.. వాటి ద్వారా రూ.5వేల కోట్లు దోచేసింది. అది కాడా లిక్కర్ కంపెనీల నుంచి కాదు. కమీషన్లు ఇవ్వడం కోసం అంటూ అటు కంపెనీలకు రేట్లు పెంచి, ఆ పెంచిన మొత్తాన్ని ఇటు వైసీపీ నేతలు తమ ఖాతాల్లో వేసుకున్నారు. అంటే ప్రజాధనాన్ని ఆ చేత్తో కంపెనీలకు ఇచ్చి... ఈ చేత్తో జగన్ తన జేబులో వేసుకున్నారని అంచనా. అలా పోగేసిన రూ.5వేల కోట్లు హైదరాబాద్‌లో దాచిపెట్టి, తాజా ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు వాడుకున్నట్లు ఆరోపణలున్నాయి. మిగిలిన మొత్తం బెంగళూరుకు తరలించారని తెలుస్తోంది. బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి ఇంట్లో శుక్రవారం జరిగిన సోదాల్లో దీనిపై మరింత కీలక సమాచారం బయటపడినట్టు సమాచారం. తెలుగుదేశం ప్రభుత్వంలో మద్యం షాపులు ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో ఉండేవి. ఏ బ్రాండ్లు అమ్మాలనేది అప్పట్లో వారిష్టం. జగన్ దీనిని మార్చేశారు. ప్రభుత్వ మద్యం షాపుల విధానం ప్రారంభించారు. షాపుల్లో ఏ బ్రాండ్లు అమ్మాలో సర్కారు పెద్దలే నిర్ణయించారు. లిక్కర్ కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 కమీషన్‌గా ఇవ్వాలని కంపెనీలకు ప్రతిపాదించారు. అలా ఇచ్చిన కంపెనీల మద్యమే కొన్నారు. రాష్ట్రంలోని డిస్టిలరీలను అనధికారికంగా 'స్వాధీనం' చేసుకుని.. రకరకాల పేర్లతో సొంత బ్రాండ్లను ప్రవేశ పెట్టారు. వాటినే మద్యం దుకాణాల్లో విక్రయించారు. అంటే... ఒకవైపు కమీషన్లు, మరోవైపు సొంతంగా మద్యం తయారు చేసి, బేవరేజెస్ కార్పొరేషన్‌తో కొనుగోలు చేయించి, ప్రభుత్వ దుకాణాల్లో విక్రయించడం! ఇలా అన్ని రకాలుగా ఆదాయమే! ఈ ఐదేళ్లలో 14.38కోట్ల కేసుల లిక్కర్, 5.83కోట్ల కేసుల బీరు రాష్ట్రంలో అమ్ముడైంది. ఇందులో లిక్కర్‌పై రూ.3600 కోట్లు, బీరుపై రూ.900 కోట్లు ప్రభుత్వం నుంచి కంపెనీలకు వెళ్లి, మళ్లీ తిరిగి వైసీపీ నేతలకు చేరాయి. మొదట ఈ నగదు వసూలును హైదరాబాద్ కేంద్రంగా నడిపారు. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే వెళ్లి హైదరాబాద్‌లో కేసుల చొప్పున కమీషన్లు ఇచ్చేవారు. ఈ క్రమంలోనే జగన్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఫార్మా కంపెనీకి రూ.300 కోట్లు ఇచ్చారు. ఆ కంపెనీపై ఐటీ దాడులు జరిగి సీజ్ కావడంతో బెంగళూరుకు మార్చారని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీ నడిపే వైసీపీ సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ వసూళ్లకు కేంద్ర బిందువు. తర్వాత అనేక మంది అందులోకి వచ్చారు.

ఎవరి పాత్ర ఏంటి?

ఈ తతంగం నడిపించేందుకు ఎక్సైజ్, బేవరేజెస్ కార్పొరేషన్‌లో అనేక మంది పనిచేశారు. కమీషన్లు ఇచ్చే కంపెనీలకే ఆర్డర్లు ఇచ్చే బాధ్యతను చివరివరకూ ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డికి అప్పగించారు. ఆయన చెప్పిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు వెళ్తాయి. మాకెందుకు ఇవ్వరని ప్రశ్నించిన కంపెనీలకూ కొన్నిసార్లు ఆర్డర్లు ఇచ్చారు. కానీ ఆ బ్రాండ్లను షాపుల్లో పెట్టి అమ్మకుండా, ఎవరూ కొనట్లేదని తిప్పి పంపారు. ఇక ఏ రోజు ఏ బ్రాండ్లు ఎక్కువ అమ్మాలి అనేది ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్ చూసుకున్నారు. దీనికి సంబంధించిన చార్టు 'తాడేపల్లి' పెద్దల నుంచి అందేది. కంపెనీలకు బకాయిల విడుదల అంశాన్ని రిటైర్డ్ కార్పొరేషన్ అధికారి వేణుగోపాల్ చూశారు. ప్రతి బిల్లులో 20శాతం కమీషన్ విడుదల చేశారు. 90 రోజులుగా స్టాకు అమ్ముడుపోలేదనే కారణాన్ని చూపి ఎడాపెడా గ్రౌండింగ్ చార్జీలను రిటైర్డ్ కార్పొరేషన్ అధికారి శ్రీనివాసరెడ్డి తీసుకున్నారు. తొలుత ఎడాపెడా గ్రౌండింగ్ చార్జీలు విధించేవారు. తర్వాత వాటి అసలు లెక్కలు అంచనావేసి అందులో అసలు చార్జి పోను మిగిలింది తిరిగి కంపెనీలకు ఇచ్చేందుకు 20శాతం కమీషన్ వసూలుచేశారు. అటు కేసులపై కమీషన్లు, ఇటు కార్పొరేషన్‌లో వసూళ్లు కలిపి మొత్తంగా రూ.5వేల కోట్లకు పైగానే ప్రజాధనాన్ని దోపిడీ చేశారు. మార్కెట్ ఆధారంగా మద్యం కంపెనీలు కొత్త కొత్త పేర్లతో బ్రాండ్లు విడుదల చేస్తుంటాయి. తయారీ, సరఫరా ఇతరత్రా కారణాల దృష్ట్యా ప్రతి కంపెనీ ఎక్కువ పేర్లతో బ్రాండ్లు అమ్ముతుంది. అంటే ఒకే బ్రాండ్‌కు చివర్లో డీలక్స్, ప్రీమియం, స్ట్రాంగ్, లైట్ ఇలా వేర్వేరు పేర్లతో బ్రాండ్లను రిజిస్ట్రేషన్ చేసుకుంటుంది. ఇలా ఏదైనా కొత్త రిజిస్ట్రేషన్ చేసుకుంటే దానికి ఎక్సైజ్ శాఖ లేబుల్ ఇవ్వాలి. దానికి కార్పొరేషన్‌లో రూ.50లక్షలు చొప్పున వసూలు చేశారు. ప్రతి ఏటా రెన్యువల్‌కు ఒక్కో లేబుల్‌కు రూ.5లక్షలు తీసుకున్నారు.

దశావతార వెంకన్న సేవలో భువనేశ్వరి, బ్రాహ్మణి



వేద పండితుల ఆశీర్వచనం పొందుతున్న భువనేశ్వరి, బ్రాహ్మణి

పెదకాకాని, జూన్7: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల శ్రీ దశావతార వెంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి, మాజీమంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణిలు దర్శించారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ భాస్కరరావు, స్వర్ణకుమారి దంపతులు, ఆలయ అర్చకులు, వేద పండితులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రదక్షిణ నిర్వహించి, దశావతార వెంకటేశ్వర స్వామికి, మహాలక్ష్మి అమ్మవారికి, విష్ణ్వేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయంలోని నాగేంద్రస్వామిని దర్శించి పూజలు జరిపించారు. అనంతరం భువనేశ్వరి, బ్రాహ్మణి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్నలకు వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాన్ని అందజేశారు. కార్యక్రమంలో లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్ ప్రశాంతి దంపతులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రైళ్ల దారి మళ్లింపు

గుంటూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ వర్కులు కారనంగా రెండు రైళ్లను దారి మళ్లించి నడపనున్నట్లు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు. 12756 భావనగర్ - కాకినాడ పోర్టు ఎక్స్‌ప్రెస్ రైలుని ఈ నెల 8, 15, 22, 29 తేదీల్లో ఏలూరు, తాడేపల్లిగూడెం మార్గంలో కాకుండా గుడివాడ మీదగా మళ్లిస్తామన్నారు. నెంబరు.12806 లింగంపల్లి - విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ని కూడా ఈ నెల 8, 9, 11, 12, 15, 15, 18, 19, 22, 23, 25, 26, 29, 30 తేదీల్లో గుడివాడ మీదగా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ మార్పులను ప్రయాణీకులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

ఐటీఐ కళాశాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ

గుంటూరు(విద్య), జూన్ 7: జిల్లాలో నిరుద్యోగ యువతకు ఐటిఐ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సాయివరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిట్టర్, హెల్పర్, ఎలక్ట్రిషియన్, ఆటోమొబైల్‌వాషర్ తదితర ట్రేడుల్లో మూడునెలల పాటు శిక్షణ ఇస్తామని, తరువాత పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 8074607278, 8333973929లో సంప్రదించాలని సూచించారు.

మద్యం నిల్వల తరలింపునకు యత్నం

● పిన్నెల్లి సోదరులు నిర్వహిస్తున్న బార్‌లో.. ● అడ్డంగా దొరికిపోయిన వైసీపీ మూకలు



అక్రమ మద్యం తరలిస్తున్న దృశ్యం

మాచర్లటౌన్, జూన్ 7: మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లో పిన్నెల్లి సోదరులు నిర్వహిస్తున్న లక్ష్మీ బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్‌లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచారు. గురువారం రాత్రి వీటిని అక్రమంగా తరలించేందుకు పథకం పన్నారు. ఈ క్రమంలో ముందుగా టాటాఏస్ వాహనాన్ని రెస్టారెంట్ వద్దకు తీసుకొచ్చి మద్యం నిల్వలను ఆ వాహనంలో ఎక్కించారు. ఈ సమాచారం టీడీపీ నేతలకు తెలియడంతో అక్కడకు చేరుకున్నారు. విషయం బయటకు పొక్కుతుందని వెంటనే పిన్నెల్లి సోదరులకు చెందిన వైసీపీ మూకలు తిరిగి వాటిని స్టాక్‌రూంలో దాచి అక్కడి నుంచి పలాయనం చిత్తగించారు.

సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి, ప్రభుత్వ వైన్స్‌ల నుంచి తెప్పించిన మద్యం బాటిళ్లను లక్ష్మీ బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్ గోడౌన్‌లో దాచి ఉంచారు. ఎన్నికల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓడిపోవడంతో ఆ నిల్వలను అర్ధరాత్రి వేళ మరో ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగా టీడీపీ శ్రేణులు పసిగట్టాయి. దీంతో చేసేదేమీ లేక తిరిగి వాటిని స్టోర్‌లో పెట్టేసి తాళం వేసి వెళ్లిపోయారు. కాగా మద్యం అక్రమ నిల్వలపై టీడీపీ శ్రేణులు సెబ్ కార్యాలయానికి ఫోన్ చేసినా అధికారులు స్పందించలేదు. నిల్వలపై అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ శ్రేణులు కోరుతున్నారు.

ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం

● ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్, జూన్7: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకే తమ అధికారిని వినియోగిస్తాం తప్ప స్వలాభానికి వాడుకోము అన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం చింతలపూడి డీవీసీ కళ్యాణమండపంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడినా. పోలీసులను చెప్పు చేతల్లో పెట్టుకుని ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టినా ప్రజలు టీడీపీ కూటమి వైపే నిలబడ్డారన్నారు. వైనాట్ 175 అన్ని జగన్ పిలుపిస్తే కనీసం పదిశాతం సీట్లు కూడా దక్కనివ్వలేదని ఎద్దేవా చేసారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజావేదిక కూల్చటం ద్వారా పాలన మొదలు పెట్టిన జగన్‌రెడ్డి అంతానికే ఆనాడే బీజం పడిందన్నారు. అమరావతిపై అసత్యాలు ప్రచారం చేసి కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టడమే కాకుండా ఇన్ సైడర్ ట్రేడింగ్ వంటి ఆరోపణలు చేసి ఒక్క దాని నిరూపించ లేకపొయ్యారన్నారు. నారాలోకేష్ యువగళం పాదయాత్ర, టీడీపీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని నిపిందన్నారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన నాడు జనసేనాన్ని పవన్ కళ్యాణ్ ఆనాటి పరిస్థితులను చూసి చెలించి పొత్తుకు ముందుకువచ్చారన్నారు. జనసేనాని పొత్తు ప్రకటనతోనే వైసీపీ భూస్థాపితం ఖాయం అయిందన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీలు, బీసీలు అంటే విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, సజ్జలరెడ్డి మాత్రమేనన్నారు. శేకూరు గ్రామంలో ప్రజలు కోరిన విధంగా గ్రావెల్ తవ్వకాలను అనుమతించేంది లేదని స్పష్టం చేసారు. పొన్నూరులో గంజాయి, రౌడీయిజం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికడతామని తెలిపారు. తన తండ్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి హయాం నుంచి తన వరకు 41 సంవత్సరాలు పొన్నూరు నియోజకవర్గం తమ కుటుంబం వెంటే ఉందన్ని గుర్తు చేశారు. వైసీపీకి సహకరించి వేధించిన అధికారులపై ప్రతి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మళ్లీ వెలగాలి

● ఐ లవ్‌అమరావతి.. పార్కుకు జీవం పోయండి
● హైవే లైటింగ్‌ను పునరుద్ధరించండి అని కోరుతున్న ప్రజానీకం



వారధి వద్ద కళావిహీనంగా మారిపోయిన ఐ లవ్ అమరావతి సైన్ బోర్డు పార్కు

మంగళగిరి, జూన్ 7: వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసిన ఐ లవ్ అమరావతి సైన్ బోర్డు పార్కుకు తక్షణమే పునరుజ్జీవం పోయాలని ప్రజలు నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అమరావతి నగరంలోకి జాతీయరహదారి 16 నుంచి దారితీసే ప్రాంతంగా చెప్పబడుతున్న... సీడ్‌యాక్సిస్ రోడ్డు ఆరంభం కానున్న వారధి వద్ద మణిపాల్ ఆసుపత్రి సమీపంలో హైవే మధ్య గత ప్రభుత్వం అత్యంత సుందరంగా దీనిని ఏర్పాటుచేసింది. ఈ పార్కులో అందమైన గ్రీనరీతో పాటు మధ్యలో ఓ ఎత్తయిన వాటర్ ఫౌంటేన్‌ను విద్యుద్దీపకాంతులతో ఎంతో రమణీయంగా ఏర్పాటుచేశారు. ఉదయం, సాయంకాలం వేళల్లో వాటర్ ఫౌంటేన్ పనిచేసే విధంగా... రాత్రివేళ్ల విద్యుద్దీపకాంతులతో శోభాయమానంగా వెలిగిపోతూ చూపరులను ఇట్టే ఆకట్టుకునేలా ఈ సైన్ బోర్డు పార్కు కనిపించేది. అయితే ఇందులోని ఐ లవ్ అమరావతి ఇంగ్లీషు అక్షరాలను చూసి వైసీపి పాలకులు ఈ పార్కుపై కన్నెర్ర చేశారు. సీఆర్‌డీఏ దీని నిర్వహణను పూర్తిగా విస్మరించింది. గత అయిదేళ్లుగా నిర్వహణ కొరవడడంతో అమరావతి సైన్ బోర్డు పార్కు కనీసం నీటి తడుపులకు కూడ నోచుకోలేక... పూర్తిగా ఎండి కళావిహీనంగా మారింది. అంతేకాదు సీతానగరం కొండవాలు ప్రాంతంలో ఖాళీగా వున్న ప్రభుత్వభూమిని కూడ ఆకర్షణీయంగా మలిచేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ లక్షలు వెచ్చింది మినీ పార్కులను ఏర్పాటుచేసి వాటి నిర్వహణ బాధ్యతలను నాటి తాడేపల్లి పురపాలకసంఘానికి అప్పగించింది. వైసీపి పాలకులు దీనిని కూడ చిదిమేసి ఈ ప్రాంత పచ్చదనాన్ని హరించివేశారు.

అప్పట్లో టీడీపి ప్రభుత్వం ఇంచుమించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీనుంచి విజయవాడ వరకు జాతీయరహదారిపై సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటుచేయించి వాటిని ప్రతి రాత్రీ వెలిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ చేసేది. 2019లో వైసీపి అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఈ హైవే సెంట్రల్ లైటింగ్ ఆసాంతం ఆరిపోయింది. కనీసం డీజీపి కార్యాలయం ఎదుట కూడ లైట్లు వెలగడం లేదు. కేవలం కుంచనపల్లి బ్రిడ్జి, మంగళగిరి వద్ద ఆత్మకూరు ఎన్నారై జంక్షన్ వద్ద మాత్రమే కొన్ని లైట్లు వెలుగుతున్నాయి. మిగతా హైవే ప్రాంతమంతా అంధకారం రాజ్యమేలుతుంది. అలాగే, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ-హైదరాబాద్ రూటులో భవానీపురం నుంచి ఇబ్రహీంపట్నం రింగు వరకు టీడీపి ప్రభుత్వం సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటుచేసి సుమారు 15 కిలో మీటర్ల పొడవునా రాత్రివేళలో కూడ పట్టపగలు మాదిరి వుండేలా పర్యవేక్షణ చేసింది. కానీ వైసీపి అధికారంలోకి వచ్చిన గత అయిదేళ్ల నాటి నుంచి ఈ హైవే రూటులో కూడ అంధకారం రాజ్యమేలుతుంది. ఇపుడు రాష్ట్రానికి వైసీపి పీడ విరగడ అయిన నేపథ్యంలో టీడీపి ప్రభుత్వం తిరిగి ఈ ప్రాంతాలకు వెలుగులు ప్రసాదించేలా నాటి కళారూపాలకు తిరిగి జీవం పోయాలని ప్రజలు కోరుతున్నారు.

దాడులు వద్దు.. అభివృద్ధే ముద్దు

● తప్పుచేసిన వారిని చట్టం తప్పక శిక్షిస్తుంది
● ఎవరికి ఏ ఇబ్బందులున్నా నాకు ఫోన్ చేయండి
● పార్టీ శ్రేణులకు సూచించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జూన్ 7: ఐదేళ్ల వైసీపీ అరాచకపాలనకు రాష్ట్రంలో తెరపడిందని, ఇక అభివృద్ధే మంత్రంగా ఉమ్మడి ప్రభుత్వం ముందుకెళ్తుందని గురజాల నూతన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సమష్టి కృషితో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని, ప్రజల తీర్పు వన్‌సైడ్ అయిందని, ప్రజలు మనపై వుంచిన నమ్మకాన్ని వమ్ముకానివ్వమని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరూ వైసీపీ శ్రేణులపై దాడులకు పాల్పడవద్దని సూచించారు. ఎవరు ఇతర విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. వైసీపీ శ్రేణులు చేసినట్లుగా మన శ్రేణులు అరాచకాలు చేస్తే వారికీ మనకి తేడా ఏముందన్నారు. వైసీపీ అధికారంలో వున్నప్పుడు విర్రవీగి ప్రవర్తించినవారికి చట్టపరంగా శిక్షలుంటాయే కానీ ఏ ఒక్కరు ఎదుటివారిపై భౌతికదాడులకు పాల్పడవద్దన్నారు. ఒకరి వ్యాపారంలో మరొకరు జోక్యం చేసుకోకూడదని, ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తరువాత ప్రజలందరినీ నా కుటుంబసభ్యులుగానే భావిస్తానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా, ఏ సమస్యవున్నా తనకు తెలియజేయాలంటే 9849355955 నెంబరుకు ఫోన్‌చేయాలని యరపతినేని సూచించారు.

జగన్ ముఠా దోచుకుంది కక్కిస్తాం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



ప్రత్తిపాటిని ఆశీర్వదిస్తున్న వేద పండితులు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 7: ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఐదు సంవత్సరాల్లో రూ.8 లక్షల కోట్లకు పైగా దోచేసిన వైసీపీ దోపిడీ మొత్తాన్ని తిరిగి కక్కిస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం సహా అనేక రూపాల్లో జగన్ ముఠా ప్రజాధనాన్ని కొల్లగొట్టిందన్నారు. ఇందుకు సంబంధించి లెక్కలుతేల్చే పని కొత్త ప్రభుత్వం కొలువుదీరగానే మొదలవుతుందన్నారు. చిలకలూరిపేట నుంచి అద్భుత విజయం సాధించిన ప్రత్తిపాటికి శుక్రవారం కూడా ప్రజాభిమానం పోటెత్తింది. ఆయనకు అభినందనలు తెలపటానికి తరలివచ్చిన జన సందోహంతో చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాసం కిటకిటలాడింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ గోవిందరాజులు, డీఈ రమణ, ఏఈ శ్రీనివాసరావు, మెప్మా ఆర్పీలు, నాదెండ్ల, యడ్లపాడు ఎస్‌ఐలు ప్రత్తిపాటిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ 8లక్షల కోట్లు దోపిడీపై ప్రతిపక్షంలో ఉండగానే పూర్తి వివరాలతో తెలుగుదేశం పార్టీ తరుపున బుక్‌లెట్ విడుదల చేశామని ఆయన గుర్తు చేశారు. జే బ్రాండ్‌కు మద్యం కమిషన్‌ల రూపంలో లక్ష కోట్లకు పైగా దండుకున్నారని, దానికి సంబంధించి నిగ్గు తేల్చే పని సీఐడీ ద్వారా ప్రారంభమైందని, దాని తరువాత లక్షకోట్ల విలువైన అసైన్డ్ భూముల కుంభకోణం ఉందని, దానిలో వైకాపా నేతల నుంచి కొంతమంది సీనియర్ అధికారుల పాత్రపైన విచారణ తప్పదన్నారు. జగన్ బినామీ సంస్థ ఇండోసోల్ కుంభకోణం, విద్యుత్ ఒప్పందాలు, బాండ్లలో గోల్‌మాల్ ద్వారా వేలకోట్లు దోచేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. విశాఖ భూముల కుంభకోణంలో మరో 40వేల కోట్ల వరకు లెక్క తేలుతుందన్నారు. వీటన్నింటిలో ప్రమేయం ఉన్న వైసీపీ నాయకులు, అధికారులు తప్పక విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.

టీడీపీ పాలనలోనే బీసీలకు సామాజిక న్యాయం

మంగళగిరి, జూన్ 6: టీడీపీ ప్రభుత్వ పాలనలోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని, చంద్రబాబు హయాంలో రాబోయే కాలంలో బీసీలకు మంచి రోజులు రాబోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నేతలు కేకు కట్ చేసి టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీల రాజకీయ ప్రయాణం తెలుగుదేశంతోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, గౌరవాధ్యక్షుడు నిమ్మల శేషయ్య, ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, అధికార ప్రతినిధి బి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య, బందారు సోమరాజు, ఉడతా శ్రీనివాసరావు, స్వాతి, మేకా వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను జగన్ నిర్వీర్యం చేశారు

● జిల్లా పరిషత్‌కు రావాల్సిన రూ.60 కోట్ల నిధులను దారి మళ్లించారు..
● ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలను చులకన భావంతో చూశారు
● జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, తదితరులు

గుంటూరు సిటీ, జూన్ 7: గుంటూరు జిల్లా పరిషత్‌కు రావాల్సిన రూ. 60కోట్ల నిధులను జగన్ దారిమళ్లించారని జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె జగన్ ప్రభుత్వం పై పలు ఆరోపణలు చేశారు. జగన్ దళితులకు పేరుకే పదవులు ఇస్తారని, అధికారాలు మాత్రం తన వద్దే ఉంచుకుంటారని అన్నారు. గుంటూరు జిల్లా పరిషత్‌కు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘము నిధులు, ఇసుక, ఖనిజాల సీనరేజ్, స్టాంప్ డ్యూటీ సర్‌చార్జ్, ఇతరాల ద్వారా సుమారు రూ.60 కోట్లు పైబడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని అన్నారు. వాటి విడుదల కోసం అని ఎన్నిసార్లు ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నించినా దళితురాలు అన్న చులకన భావనతో కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆవేదన చెందారు. జడ్పీ చైర్మన్‌కు క్యాబినెట్ హోదా ప్రభుత్వం కల్పించినప్పటికీ అధికారికంగా కారు కూడా ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితిని తాను ఎదుర్కొన్నానన్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో తమకు సీటు ఇవ్వకుండా ఘోరంగా మోసం చేసినందుకే తాము వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ప్రొటోకాల్ పాటించే విషయంలో ఎమ్మెల్యేలు జడ్పీటీసీలను చాలా చులకనగా చూశారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడుని కలిసి జిల్లా పరిషత్ నిధుల విషయంపై చర్చిస్తానని కత్తెర హెనీ క్రిస్టీనా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సురేష్‌లను శుక్రవారం సాయంత్రం కలిసి అభినందించారు.

ఎయిమ్స్ డైరెక్టర్‌తో ఎస్ఆర్ఎం ప్రతినిధుల భేటీ

● పరిశోధనా రంగ ప్రాజెక్టులపై పరస్పర చర్చలు



ఎయిమ్స్ డైరెక్టర్ మదబానందకర్‌తో మనోజ్‌కుమార్ అరోరా

మంగళగిరి సిటీ, జూన్7: మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మదుబానందకర్‌తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రతినిధులు శుక్రవారం భేటీ అయ్యారు. గతేడాది ఎయిమ్స్, ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య బోధన, పరిశోధనలకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంవోయూ ద్వారా తీసుకున్న నిర్ణయాలను అమలు పరిచేందుకు ఎయిమ్స్ సహకారం అవసరమని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు వెళ్లవలసిన అవసరం వుందని ఎస్ఆర్ఎం ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనల పురోగతిని వివరించారు. ఎస్ఆర్ఎం చేపట్టే రీసెర్చ్ ప్రాజెక్టులు, అవుట్‌రీచ్ ప్రోగ్రామ్స్, వర్క్‌షాప్స్, ఇన్నోవేషన్స్ వంటి అంశాల్లో రెండు సంస్థలు పరస్పర సహకారం అందించుకోవాలని కోరారు. వర్సిటీ బయోలాజికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ జయశీలన్ మురుగయ్యన్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ స్వరూపాన్ని తెలియజేస్తూ పరిశోధనలకు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎయిమ్స్ డైరెక్టర్ మదుబానందకర్ స్పందిస్తూ పలు సూచనలు చేశారు. నెలకోసారి ఎస్ఆర్ఎం, ఎయిమ్స్ ప్రతినిధులు సమావేశమై పరిశోధనలకు సంబంధించిన అంశాలపై చర్చించుకోవడం మంచిదన్నారు. ఉమ్మడి పరిశోధనలకు అవసరమైన ల్యాబ్‌లను అందుబాటులో వుంచుతామని తెలిపారు. ఈ భేటీలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, డాక్టర్ శ్రీమంత్‌కుమార్ దాస్, డాక్టర్ దీప్తి, డాక్టర్ ఆరతి గుప్తా, ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ సీవీ టామీ, ప్రొఫెసర్ల మహేష్‌కుమార్ రవ్వా, డాక్టర్ కేపీ సునీత తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన తుమ్మకోట వైసీపీ సర్పంచ్



టీడీపీలో చేరిన వైసీపీ తుమ్మకోట సర్పంచ్ నలబాలునాయక్

రెంటచింతల, జూన్ 7: మండలంలోని తుమ్మకోట గ్రామ సర్పంచ్ నల బాలునాయక్ శుక్రవారం టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ లింగా పున్నారావు, మాధవరావు, పోట్ల నరశింహారావు, సతీష్, బ్రహ్మం, జాన్ మీరా, గ్రామపార్టీ అధ్యక్షుడు అంకారావు, రామచంద్రుడు, కొనకంచి నరశింహారావు, చంటి, ఎర్ర బలునాయక్ తదితరులున్నారు.


జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవికి రాము రాజీనామా

గుంటూరు, జూన్7: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పదవికి రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) శుక్రవారం రాజీనామా చేశారు. శుక్రవారం సాయంత్రం బ్యాంకు అధికారులు చైర్మన్ రాము, పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. బ్యాంకు చైర్మన్‌గా పనిచేయడం తనకు సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా రాము విలేకరులకు తెలిపారు. తనకు సహకరించిన పాలకమండలి సభ్యులు, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులకు ఆయన కృతజ్ఞత లు తెలిపారు.



రాజీనామా చేస్తున్న రాతంశెట్టి సీతారామాంజనేయులు తదితరులు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో షానున్‌కు స్వర్ణం



స్వర్ణ పతకం సాధించిన షానున్

మంగళగిరి సిటీ, జూన్ 7: రాజస్థాన్‌లో జరుగుతున్న సబ్ జూనియర్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి పోటీల్లో తెనాలికి చెందిన ఎం.షానున్ 43 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించిందని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలియజేశారు. షానున్ తెనాలి పట్టణంలోని క్విక్ జిమ్ సెంటరులో ఘట్టమనేని సాయిరేవతి వద్ద శిక్షణ పొందుతుంది. స్వర్ణపతకం సాధించిన షానున్‌ను ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్య నారాయణ, ప్రతినిధులు ఆర్ఎన్ వంశీకృష్ణ, సకల కోటేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బి.ప్రసాద్, బి.చంద్రిక, పి.భాస్కర్ తదిత రులు అభినందించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.55 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

పల్నాడు వార్తలు



బ్రహ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాపు సంఘ నేతలు

బ్రహ్మారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

కారంపూడి, జూన్ 7: మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జూలకంటి బ్రహ్మారెడ్డికి టీడీపీ శ్రేణులు వెల్లువలా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శుక్రవారం కారంపూడి మండల ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు ఆధ్వర్యాన కాపు సంఘ నేతలు గుంటూరులో బ్రహ్మారెడ్డిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపి వేంకటేశ్వరస్వామి జ్ఞాపికను అందించారు. తనను గెలుపునకు సహకరించిన మండల నేతలు, కార్యకర్తలకు బ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మిన శ్రీనివాసరావు, పలిశెట్టి రాఘవ, బొమ్మిన శేషగిరి, పురంశెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిన వీరబ్రహ్మం, పలిశెట్టి శ్రీనివాసరావు, జక్కా వీరయ్య, పెనుగొండ రాంబ్రహ్మం, రెస్టారెంట్ సుబ్బారావు, చింతపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ దాసరి సంఘ నేతలు సంబరాలు

జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం కారంపూడి పట్టణంలో ముదిరాజ్ దాసరి సంఘ నేతలు సంబరాలు జరుపుకున్నారు. గులాంలు చల్లుకొని కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, గోరంట్ల నాగేశ్వరరావు, సయ్యద్ బాజీ, ఎస్పీఆర్ కృష్ణ, తుపాకుల చిన రత్తయ్య, సాగినబోయిన నాగరాజు, మున్నూరి యేసయ్య, తుపాకుల వెంకటపతి పాల్గొన్నారు.



పాదయాత్రలో మహిళలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూటమి నేతలు

కూటమి గెలుపుతో నేతల పాదయాత్ర

● అడిగొప్పుల నుంచి అమ్మవారి గుడి వరకు భారీ ర్యాలీ

దుర్గి, జూన్ 7: కూటమి గెలుపుతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం మండల పరిధిలోని అడిగొప్పుల నుంచి వెయ్యి మందికి పైగా మహిళలు, వృద్ధులు, యువత భారీ ర్యాలీగా నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానానికి పాదయాత్రగా చేరుకున్నారు. డీజే చప్పుళ్లు, పసుపు జెండా రెపరెపలతో వృద్ధులు సైతం నృత్యం చేస్తూ టపాసులు కాల్చుతూ సంబరాలు చేశారు. దీంతో అమ్మవారి దేవస్థాన ప్రాంగణం పసుపుమయంగా మారింది. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. టీడీపీ నేతలు మాట్లాడుతూ.. ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆ మాటపై నిలబడతారా అంటూ సవాళ్లు విసిరారు.

బ్రహ్మారెడ్డి గెలుపుపై విశ్వబ్రాహ్మణుల హర్షం

మాచర్ల రూరల్: మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో విశ్వబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని విశ్వ బ్రాహ్మణుల కల్యాణ మండపంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంబోజు వేణు, పోకూరి కాశీపతి, తేనేపల్లి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల : రెంటచింతల, జెట్టిపాలెం, మిట్టగుడిపాడు, పాలువాయి తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది టీడీపీ నేతలు శుక్రవారం గుంటూరు వెళ్లి బ్రహ్మారెడ్డిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గొంటు సుమంత్ రెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు.

చేపల అక్రమ పట్టివేతను అరికట్టండి

● జిల్లా అధికారికి వినతిపత్రం అందజేత

మాచవరం, జూన్ 7: మాచవరం మండలంలోని వెల్లంపల్లి కృష్ణానదిలో చేపలను అక్రమంగా పట్టివేత కార్యక్రమాన్ని అరికట్టాలంటూ వెల్లంపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గొర్రె హనుమంతరావు జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావుకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి వెళ్లిన హనుమంతరావు మత్స్యశాఖ అధికారిని కలిసి వెల్లంపల్లి సమీపంలోని కృష్ణానదిలో అక్రమంగా వలలువేసి లైసెన్స్ లేనివారు చేపల వేట చేస్తున్నారని, అలాంటి వారిని అరికట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా సొసైటీ సంఘ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా చేపల వేటను చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకొని అక్రమ చేపలవేటను అరికట్టాలని జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నకరికల్లు, జూన్ 7 : దేచవరం మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కే వేళాంగిని మేరీ కోరారు. ప్రవేశాల కోసం మరిన్ని వివరాలకు దేచవరం మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ యువత

దాచేపల్లి, జూన్ 7: గురజాల ఎమ్మెల్యేగా యరపతినేని శ్రీనివాసరావు భారీ మెజారిటీతో గెలుపొందడంతో నగర పంచాయతీలోని ఇరికేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ యూత్ చర్చిలో టీడీపీ నేతలు 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. యూత్ నాయకులు నాగెండ్ల డేవిడ్ ఆధ్వర్యంలో ఎస్సీ యువకులంతా ఏకమై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మాచవరం : మండలంలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం టీడీపీ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రాజుపాలెం: రాష్ట్రంలో కూటమి విజయం సాధించటం పట్ల ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను తోట నరసయ్య కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నరపుశెట్టి కోటేశ్వరరావు, కేదారి రమేష్, చెవుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



భాష్యం ప్రవీణ్‌ను సత్కరిస్తున్న అంగన్ వాడీ టీచర్లు

భాష్యం ప్రవీణ్‌కు అంగన్‌వాడీల సత్కారం

క్రోసూరు, జూన్ 7 : పెదకూరపాడు నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన భాష్యం ప్రవీణ్‌ను శుక్రవారం నియోజక వర్గంలోని అన్ని మండలాల అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆయనను ఘనంగా సత్కరించారు. అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన వారికి హామి ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు శివ పార్వతి, మెరీన, సామ్రాజ్యం, కుమారి, రాధా, ఉమా, విజయలక్ష్మిలు బాష్యం ప్రవీణ్‌ను కలసిన వారిలో ఉన్నారు. రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి వేగుంట రాణి అంగన్ వాడీ టీచర్లను భాష్యం ప్రవీణ్‌కు పరిచయం చేశారు.

నా విజయం నియోజకవర్గ ప్రజలకు అంకితం



ర్యాలీగా వస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

● సత్తెనపల్లి తాజా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ
● ఫలితాల అనంతరం తొలిసారిగా పట్టణానికి వచ్చిన కన్నా
● గజ మాలలు, హారతులతో ఘన స్వాగతం పలికిన నేతలు

సత్తెనపల్లి, జూన్ 7: తన విజయం సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలకు అంకితమని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి శాసనసభ్యుడిగా ఎన్నికై తొలిసారిగా సత్తెనపల్లి పట్టణానికి వచ్చిన కన్నాకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్య కర్తలు, అభిమానులు హారతులతో, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. నందిగామ అడ్డరోడ్డు నుంచి సత్తెనపల్లిలోని టీడీపీ ప్రజా వేదిక వరకు ర్యాలీగా కన్నా తరలివచ్చారు.



ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పాలకులం కాదని, సేవకులమని నిరూపిస్తామన్నారు. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలనే నినాదంతో పని చేశామన్నారు. అహంకారం, నియంతృత్వ పాలనకు ప్రజలు చరమ గీతం పాడారన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

సత్తెనపల్లి డీఎస్పీ గురునాథబాబు ఆధ్వర్యంలో సీఐలు శ్రీనివాసరావు, రాజేష్, ఎస్ఐలు సంధ్యారాణి, సత్యనారాయణలు కన్నాను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మునిసిపల్ కమిషనర్ షమ్మి, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది కన్నాను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ర్యాలీలో పార్టీ నాయకులు ఆళ్ల అమరేశ్వరరావు, సాంబయ్య, మక్కపాటి రామచంద్రరరావు, ఎలినేడి రామ స్వామి, గొర్రెపాటి సుశీల, దూదేకే, సయ్యద్ పెద కరిముల్లా, రాంబో బుడే, ఆతుకూరి నాగేశ్వరరావు, రామకృష్ణ, బలిజేపల్లి సురేష్ కుమార్, బండారు నాగరాజు, గుజ్జర్లపూడి స్టాలిని, తోట నరసయ్య, నన్నెబచ్చే, అంకాళ్ళ ప్రభుదాసు, వడ్డవల్లి వలి, తురకా మేరీ గ్రేస్, నియోజక వర్గానికి చెందిన పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా వేదికలో ఎన్టీఆర్, డాక్టర్ కోడెల విగ్రహాలకు కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కన్నాను మర్యాద పూర్వకంగా కలసిన డీఎస్పీ గురునాథబాబు, సిబ్బంది

20 ఏళ్ల కల ఫలించిన వేళ..



మాచర్ల పట్టణంలోని పార్కు సెంటర్లో ఏర్పాటైన ఫ్లెక్సీలు

● బ్రహ్మారెడ్డి గెలుపుతో మాచర్లలో పసుపు జెండా రెపరెపలు
● నూతన ఎమ్మెల్యే రాక కోసం నేతల ఎదురుచూపు
● స్వాగతం పలుకుతూ భారీగా ఫ్లెక్సీల ఏర్పాటు
● ఫుల్ జోష్‌లో నియోజకవర్గ టీడీపీ శ్రేణులు

మాచర్లటౌన్, జూన్ 7: మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల రెండు దశాబ్దాల కల నెరవేరింది.. 20 ఏళ్ల తరువాత నియోజకవర్గంలో టీడీపీ జెండా రెపరెపలాడింది. బ్రహ్మారెడ్డి 33,319 ఓట్ల భారీ మెజార్టీ గెలుపొందారు. దీంతో కూటమి నేతలు ఫుల్ జోష్‌లో ఉన్నారు. ప్రస్తుతం బ్రహ్మారెడ్డి గుంటూరులో ఉన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాచర్ల నియోజకవర్గంలో అడుగుపెట్టనున్నారు. ఆయన రాకకోసం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. ఎటు చూసినా పసుపు ఫ్లెక్సీలు, బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. పసుపు మయంగా పట్టణం మారింది. ప్రధానంగా రింగురోడ్డు, పార్కు సెంటర్, బస్టాండ్ సెంటర్, మున్సిపాలిటీ, రాయవరం జంక్షన్, కొత్తపల్లి జంక్షన్, శ్రీశైలం రోడ్డుతోపాటు పట్టణ ప్రధాన రహదారుల్లో భారీగా కూటమి నేతలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

శాంతి నెలకొనేలా సహకరించాలి.. జూలకంటి బ్రహ్మారెడ్డి

జిల్లాలో పోలీసు ఆంక్షలు కొనసాగుతున్నాయని, ప్రత్యేక పరిస్థితుల వల్ల తాను రావడం ఆలస్యమైనప్పటికీ సహృదయంతో తనను అర్థం చేసుకోవాలని, నియోజకవర్గ ప్రజలు సంయమనం పాటించి శాంతి నెలకొనేలా సహకరించాలని నియోజకవర్గ ప్రజలు, కూటమి కేడర్‌కు బ్రహ్మారెడ్డి కోరారు. మన నినాదం అభివృద్ధి అని, దానిపై దృష్టి సారిద్దామని అన్నారు.



మునిసిపల్ సెంటర్లో ఏర్పాటుచేసిన టీడీపీ ఫ్లెక్సీలు



ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

విత్తన దుకాణాల్లో తనిఖీలు

పెదకూరపాడు, జూన్7: పెదకూరపాడు, 75 తాళ్ళూరు గ్రామాల్లో విత్తన దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు వీ హనుమంతరావు, మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఇంజం శాంతి తనిఖీలు నిర్వహించారు. విత్తన నిల్వలు, రికార్డులు పరిశీలించారు. విత్తన దుకాణాల్లో సర్టిఫికెట్ లేని విత్తనాలను అమ్మరాదని, విత్తన నిల్వ సూచనల బోర్డులను రైతులకు కన్పించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. విత్తనాలు కొనే రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని వారు కోరారు.

లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సైదా

నకరికల్లు, జూన్ 7: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొలుముల సైదా శుక్రవారం ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరిలో భారీ విజయాన్ని నమోదు చేసుకోవటం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మంచి స్థానం లోకేశ్ పొందుతారని సైదా ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అభినందన

అమరావతి, జూన్ 7: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీరబ్‌కుమార్‌ప్రసాద్‌ను శుక్రవారం అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు.

జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

తుళ్లూరు, జూన్ 7: రాజధాని అమరావతి పనులు మొదలైయ్యాయి. వైసీపీ ప్రభుత్వంలో 33 వేల ఎకరాల రాజధాని భూములను చిట్టడవిగా మారింది. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం ఈ నెల12న గన్నవరం వద్ద ఐటీ పార్క్‌లో జరగనుంది ప్రమాణ స్వీకారం ముందే రాజధాని పనులు మొదలు పెట్టారు. రైతుల ప్లాట్లలో రోడ్లు మౌలిక వసతులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు శుక్రవారం సాయంత్రం నుంచి మొదలు పెట్టారు, రేయంబవళ్లు పనులు జరుగుతాయని సీఆర్డీఏ అధికారులు పేర్కొన్నారు. పదుల సంఖ్యలో జేసీబీలు రంగంలోకి దిగాయి. తుళ్లూరు నుంచి నేలపాడు మీదగా హైకోర్టుకు వెళ్లే మార్గం పక్కన రైతుల ప్లాట్లలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తున్నారు.

15న మోడల్ స్కూలు ప్రవేశ పరీక్ష

రెంటచింతల,జూన్ 7 :జెట్టిపాలెం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో వివిధ తరగతుల్లో చేరడానికి నిర్వహించే ప్రవేశపరీక్ష ఈనెల 15న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కే.పాపయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతిలో 35 సీట్లు, 7వ తరగతిలో 40, 8వ తరగతిలో 25, 9వ తరగతిలో 35 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40, సెకండ్ ఇయర్లో 25 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 14వ తేదీలోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేయవచ్చన్నారు.

చేనేత నేత మృతి

మాచర్ల రూరల్, జూన్ 7: మండలంలోని కొత్తూరుకు చెందిన చేనేత నేత వంగర రామారావు హృద్రోగంతో శుక్రవారం తన నివాసంలో మృతిచెందారు. ఈయన నాగార్జున హాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే కొత్తూరులో టై అండ్ డై చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి విశేష సేవలందించారు. ఈయన మృతిపై జాతీయ టెక్స్‌టైల్స్, హస్తకళల సంస్థ రాష్ట్ర ఉన్నతాధికారులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

అన్న క్యాంటీన్‌పై ఫ్లెక్సీ

పిడుగురాళ్ల, జూన్ 7: పిడుగురాళ్ల కట్టెల అడితిల సెంటర్‌లో టీడీపీ హయాంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను వైసీపీ ప్రభుత్వం తొలగించి ఆ భవనంలో మెప్మా కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటంతో అన్న క్యాంటీన్ భవనంపై పూర్వపు మాదిరిగానే అన్నక్యాంటీన్‌ల ఫ్లెక్సీలను శుక్రవారం టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

సత్తెనపల్లి, జూన్ 7 : చెట్ల తొలగింపు, సబ్ స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా శనివారం పట్టణంలో ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రవికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పిడుగురాళ : విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టనున్న దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పిడుగురాళ్ల పట్టణంతో పాటు జానపాడు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అనుమతులు లేని విత్తనాలు సీజ్

అచ్చంపేట, జూన్ 7 : మండలంలోని వేల్పూరు పంచాయతీ పరిధిలో గల ప్రకృతి వ్యవసాయ రైతు సేవా కేంద్రంలోని అనుమతులు లేని 20 ప్యాకెట్ల పత్తి విత్తనాలను సీజ్ చేసినట్టు అచ్చంపేట ఏవో వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ షాపును తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేని రూ.17,280 విలువ గల 20 ప్యాకెట్ల పత్తి విత్తనాలను గుర్తించామన్నారు. షాప్‌ను సీజ్ చేసి 6(ఏ) కేసు పెట్టినట్టు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

ట్రాక్టర్ ట్రక్కుకు నిప్పు

● పెట్రోల్ పోసి దహనం చేసిన గుర్తు తెలియని దుండగులు

నకరికల్లు, జూన్ 7 : మండలంలోని కుంకలగుంట - చేజర్ల గ్రామాల మధ్య ఉన్న ట్రాక్టర్ ట్రక్కుకు గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంకలగుంట గ్రామానికి చెందిన సింగంశెట్టి చంద్రశేఖరరావుకు చెందిన ట్రాక్టర్ ట్రక్కు టైరుకు పంచరు పడటంతో ఎరువు తోలే క్రమంలో కుంకలగుంట - చేజర్ల గ్రామాల మధ్య గల వ్రే బ్రిడ్జి సమీపాన నేల చప్టా వద్ద గురువారం రాత్రి నిలిపి ఉంచారు. శుక్రవారం ఉదయం టైరు పంచరు వేసేందుకు మెకానిక్‌ను తీసుకొని వెళ్ళగా ట్రాక్టర్ దహనమై ఉండటాన్ని గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు వారు తెలిపారు. అంతేగాక ట్రక్కు డోర్లను తెరసి వాటి పై కూడా పెట్రోల్ పోసి నిప్పంటించారు. టైర్లు రెండు, ట్రక్కు పూర్తిగా కాలి పోయింది. ఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



దుండగులు తగల బెట్టిన ట్రాక్టర్ ట్రక్కు



లోకేశ్‌తో కోడెల శివరాం, కనుమూరి బాజీ చౌదరి, నాగోతు శౌరయ్య

లోకేశ్‌ను కలసిన సత్తెనపల్లి టీడీపీ నేతలు

సత్తెనపల్లి, జూన్ 7 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడు జిల్లాలో టీడీపీ విజయ దుందుభి మోగించటంపై ఆయనను అభినందించారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి నాగోతు శౌరయ్యలు లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్డీఏ కూటమి విజయం సాధించటంపై లోకేశ్‌కు అభినందనలు తెలియజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, లోకేశ్, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని ఈ సందర్భంగా వారు వ్యక్తం చేశారు.



యరపతినేని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బొమ్మిశెట్టి తదితరులు

యరపతినేనికి జనసేన నేతల అభినందనలు

మాచవరం, జూన్ 7: జనసేన పార్టీ మాచవరం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును గుంటూరులో కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో గెలిచిన విషయం పాఠకులకు విదితమే. ఈనేపథ్యంలో బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తన అనుచరగణంతో గుంటూరు వెళ్లి యరపతినేని శ్రీనివాసరావును కలిసి బొకే అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు పూసల రమేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఉండవల్లిలోని వారి గృహంలో శుక్ర వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని భువనేశ్వరికి చూపించి ఆశీస్సులు తీసుకున్నారు.
- పెదకూరపాడు





ఎమ్మెల్యే ప్రవీణ్‌కు బొకే అందిస్తున్న టీడీపీ నేతలు రామారావు తదితరులు

భాష్యం ప్రవీణ్‌కు నేతల అభినందనలు

పెదకూరపాడు, జూన్ 7: పెదకూరపాడు నూతన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను గుంటూరులోని కార్యాలయంలో శుక్రవారం పెదకూరపాడు మండల టీడీపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. మండల టీడీపీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, సత్తెనపల్లి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెను ముచ్చు రామారావులు బొకేలు అందించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గల్లా బాబూరావు, బెల్లంకొండ రామగోపాలరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగు యువత నాయకులు మక్కెన సాగర్ తదితరులు ఉన్నారు.



జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌కు బొకే అందిస్తున్న టీడీపీ నేతలు

కొమ్మాలపాటికి ఘన సత్కారం

పెదకూరపాడు, జూన్ 7 : పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌ను పెదకూరపాడు టీడీపీ నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి బొకే అందించి శాలువాతో సత్కరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా, ఎంపీగా గెలవటంలో ఆయన పాత్ర అమోఘం అంటూ కీర్తించారు. కార్యక్రమంలో టీడీపీనేతలు గోగులపాటి శ్రీను, పమిడిపల్లి శ్రీను, దొడ్డా బాబూరావు, కొర్రపాటి వెంకటేశ్వర్లు, గుడిపూడి బ్రహ్మానాయుడు, తురకా తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పచ్చి రొట్ట ఎరువులు

నకరికల్లు జూన్ 7 : రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం రాయితీ పై పచ్చి రొట్ట ఎరువులు పంపిణీ చేస్తున్నట్టు వ్యవసాయ అధికారి కే.దేవదాసు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనుము, జీలుగ ఒక కిలో ధర 88 కాగా, రూ సబ్సిడీతో రూ 44కు అందజేస్తున్నట్టు, గరిష్ఠంగా ఒక రైతుకు ఎకరాకు 10 కేజీల చొప్పున అందజేస్తున్నట్టు తెలిపారు. అలాగే పిల్లి పెసర విత్తనాలను రూ.134 పూర్తి ధర కాగా సబ్సిడీ పోగా ఒక కిలోను రూ.67కు గరిష్ఠంగా ఎకరాకు 8 కిలోలు అందజేస్తున్నట్టు తెలిపారు.

మతిస్థిమితం లేని మహిళకు

మహిళా పోలీసుల ఆపన్నహస్తం

దాచేపల్లి, జూన్ 7: నిత్యం రద్దీగా ఉండే రాష్ట్ర రహదారి దాచేపల్లిలోని కారంపూడి రోడ్డువద్ద శరీరంపై వస్త్రాలు లేకుండా పడివున్న మతి స్థిమితంలేని మహిళను మహిళా పోలీసులు ఆదుకున్నారు. శుక్రవారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని కారంపూడి రోడ్డు వద్ద 50 సంవత్సరాల వయసు కలిగిన మహిళ శరీరంపై ఎటువంటి దుస్తులు లేకుండా బహిరంగంగా రోడ్డు డివైడర్‌పై పడుకొని వుంది. ఈలోగా అటువైపు వెళ్తున్న మహిళా పోలీసులు గమనించి తక్షణమే స్పందించి ఇంటికి వెళ్లి దుస్తులు తెచ్చి ఆ మహిళకు ధరింపచేశారు. అనంతరం పక్కనే ఆలయంలో ఉండే వ్యక్తులకు ఆ మహిళను అప్పగించి ఆమె సంరక్షణకు తమ వంతు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మస్తాన్‌బీ,విక్టోరియాలను సీఐ సురేంద్ర బాబు, ఎస్ఐ శివనాగరాజు, మహిళా ఎస్ఐ సంధ్యారాణిలు అభినందించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



డాక్టర్ చదలవాడను అభినందిస్తున్న ఏపీఎన్జీవో అసోసియేషన్ నాయకులు

డాక్టర్ అరవిందబాబుకు ఎన్జీవో నేతల అభినందనలు

నరసరావుపేట టౌన్, జూన్ 7: ఇటీవల సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబును నరసరావుపేటలో శుక్రవారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నరస రావుపేట తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, కార్యదర్శి ఆనందనాథ్, కోశాధికారి సీహెచ్ కోటిరెడ్డి, కార్యవర్గ సభ్యులు డీవీడీ ప్రసాద్, రవికుమార్, శ్రీని వాస్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ చదలవాడకు జ్ఞాపిక అందజేస్తున్న
ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

విద్యుత్ సిబ్బంది...

నరసరావుపేట టౌన్, జూన్ 7: నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును ఆయన గృహంలో శుక్రవారం ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి అభినందించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్ర టరీ ఎస్ గురుబ్రహ్మం, సీపీడీసీఎల్ యూనిట్ సెక్రటరీ ఎం శ్రీకాంత్, సెక్రటరీ కే ప్రవీణ్, ఎస్ వెంకట్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రసన్నకుమార్, ట్రెజరర్ ఎస్ గిరిబాబు, అడిషనల్ సెక్రటరీ టీ శివనారాయణ, జనరల్ సెక్రటరీ ఎస్కే అబూబ కర్, ఆఫీస్ సెక్రటరీ ఎస్కే కరిముల్లా, గంగాధర్‌రావు, ఎస్కే రఫీ, యాసిన్, పీ వెంకటరాయుడు, డీ సుభానీ, మీటర్ రీడర్స్ జనరల్ సెక్రటరీ ఏ శివసాయి, శ్రీని వాసరెడ్డి, రాధాకృష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.



రొంపిచర్ల విచ్చేసిన అరవింద బాబుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

ఆలయాల్లో చదలవాడ పూజలు

రొంపిచర్ల, జూన్ 7: మండలంలోని రొంపిచర్లలోని అద్దంకమ్మ, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు శుక్రవారం పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పులుకూరి జగ్గయ్య, గాడిపర్తి సురేష్, కల్లి మల్లారెడ్డి, నెల్లూరి శ్రీనివాసరావు, నెల్లూరి పాపారావు, దేనువకొండ సాంబశివరాజు తదిత రులు పాల్గొన్నారు.

నమ్మకంతోనే కూటమిని గెలిపించారు

నరసరావుపేట ఎమ్మెల్యేగా గెలిచిన అరవిందబాబు

నాదెండ్ల, జూన్ 7: ప్రజలు నమ్మకంతోనే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్య ర్థులను గెలిపించారని నరసరావుపేట టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ చదల వాడ అరవిందబాబు అన్నారు. తన స్వగ్రామమైన మండలంలోని సాతులూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామా నికి వచ్చిన ఆయన ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన కష్టానికి ఫలితం దక్కింద న్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్-6 పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్న విషయాన్ని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, సర్పంచ్ ముసుగు శోభారాణి, నాయకులు జంపని వసంతరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధా తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ఈ-పోస్ట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపే అవకాశం

నరసరావుపేట టౌన్, జూన్ 7: సార్వత్రిక ఎన్నికలలో విజేతలుగా నిలిచిన నాయకులకు ఈ-పోస్ట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపేందుకు తపాలా శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ పీ వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, అభిమానులు రూ.10లు, జీఎస్టీ చెల్లించి సమీపంలోని తపాలా కార్యాలయంలో ఈ-పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలియజేయవచ్చునన్నారు. ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



శాంతి నగర్ వద్ద తాగునీటి చెరువులను పరిశీలిస్తున్న
మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి

తాగునీటి సరఫరా మెరుగుకు ప్రత్యేక చర్యలు

● మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి

నరసరావుపేట రూరల్, జూన్ 7: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో తాగునీటి సరఫరా మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నట్లు మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. నకరికల్లు మండలం శాంతినగర్ వద్ద తాగునీటి చెరువులను శుక్రవారం మునిసిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి, మునిసపల్ డిప్యూటీ ఇంజనీర్ ఓలేటి శ్రీనివాసరావు, మునిసిపల్ అసి స్టెంటు ఇంజనీర్ నాయక్ తదితరులు తాగునీటి చెరువులను పరిశీలించారు. స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. శాంతి నగర్ వద్ద వాటర్ ప్లాంట్ల ఫిల్టర్ బెడ్ల క్లీనింగ్ తదితర అంశాలపై సిబ్బం దికి పలు సూచనలు చేశారు.

7, 8, 9 తరగతులకు ప్రవేశ పరీక్షలు

రొంపిచర్ల, జూన్ 7: మండలంలోని రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ పాఠశాలలో 7, 8, 9 తరగతుల్లో ప్రవేశానికి అతితక్కువ ఉన్న సీట్లకు ఆఫ్‌లైన్‌లో పరీక్ష శుక్ర వారం నిర్వహించినట్టు ప్రిన్సిపల్ రవినాయక్ తెలిపారు. 7వ తరగతిలో 22 మంది, 8వ తరగతిలో 13మంది, 9వ తరగతిలో 22మంది పరీక్షకు హాజరైనట్టు పేర్కొన్నారు. ఫలితాల అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తా మని ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహించటానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

రొంపిచర్ల, జూన్ 7: మండలంలోని రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాల్లోని శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ శిబిరాలను గ్రామస్థులు, విద్యార్థులు అధిక సంఖ్యలో వినియోగించుకున్నట్టు గ్రంథాలయ అధికారులు సుబ్బారావు, వెంకట రావు తెలిపారు.

చంద్రబాబు,లోకేశ్‌లను కలిసిన జీవీ

వినుకొండ, జూన్ 7: ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన సతీ మణి భువనేశ్వరిని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి గురువారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. అనం తరం వినుకొండలో జీవీ ఆంజనే యులు మంచి మెజార్టీతో గెలిచిన సందర్భంగా చంద్రబాబు నాయుడు జీవీ దంపతులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడు జిల్లాలో వచ్చిన తెలుగు దేశం పార్టీకి వచ్చిన ఫలితాలపై కూడా ఆంజనే యులును, పార్టీ వర్గాల కృషిని ప్రశంసించారు.





నారా లోకేశ్‌ని కలిసి అభినందనలు తెలుపుతున్న జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,
లావు రత్తయ్యను సత్కరిస్తున్న జీవీ, మక్కెన

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్‌ను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో పాటు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ఉండవల్లి పార్టీ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలి పారు. అనంతరం వినుకొండ ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆంజనేయులుతో పాటు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుకు లోకేశ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలి పారు. నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణ దేవరాయులు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆయన తండ్రి లావు పెదరత్తయ్యను జీవీ, మక్కెన మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వైసీపీ అక్రమాలపై నిగ్గుతేలుస్తాం: జీవీ



కేక్ కట్‌చేస్తున్న జీవీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు

వినుకొండ, జూన్ 7: ఐదేళ్లుగా వైసీపీ నాయకులు చేసిన అక్రమాలపై నిగ్గు తేల్చుతామని ఎమ్మెల్యేగా గెలిచిన జీవీ ఆంజనేయులు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన జీవీ ఆంజనేయులును శుక్రవారం కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి అభి నందనలతో ముచెత్తారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి జీవీ నివాసానికి భారీగా తరలివచ్చి అభిమానులతో నివాస గృహం సందడిగా మారింది. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ జగన్ ఐదేళ్లపాటు వ్యవస్థ లను సర్వనాశనం చేశారని వాటిని చక్కదిద్దటం మా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ చెప్పినట్లు తప్పుచేసిన అధికా రులను వదిలి పెట్టేది లేదని, తప్పు చెయ్యనివాళ్లకు ఎలాంటి ఇబ్బంది లేద న్నారు. ప్రత్యేకించి లోకేశ్ యువగళం పాదయాత్రలో ప్రస్తావించిన రెడ్ బుక్‌లో ఉన్న వారందరూ చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్ప దని హెచ్చరించారు. దారితప్పిన అధికారులందరికు తమ ప్రభుత్వంలోకి నోఎంట్రీ అన్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి హైదరాబాద్ నివాసంలో సోదాలు, కూటమి ప్రభుత్వం ఎలా ఉండబో తుందో అనడానికి ఇది టీజర్ మాత్రమేనని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి చెబుతున్నట్లు ఐదేళ్లుగా వైసీపీచేసిన ల్యాండ్, శాండ్, మైనింగ్, లిక్కర్ మాఫియాల మొత్తం నిగ్గు తేల్చి తీరుతామన్నారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, లోకేశ్ కూడా మొదటి నుంచి అదే చెబు తున్నారని జీవీ గుర్తుచేశారు. ఐదేళ్ల అరాచకాలకు సంబంధించి ఫైళ్లు మాయంచేసి, ఆధారాలు ధ్వంసంచేసి సాక్ష్యాలు చెరిపేసి తప్పించుకుని పోదామంటే కుదరదన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారంతోనే ప్రజా రా జధాని అమరావతికి మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ జరగనున్నదని తెలిపారు. ఆంధ్రుల కలల రాజధాని ప్రపంచస్థాయి నగరంగా, అవకాశాల స్వర్గంగా, సర్వాంగ సుందరంగా అమరావతి రూపుదిద్దుకోబోతుందన్న మాటే ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. పోలవరం పూర్తి, నదుల అనుసంధానంతో రాష్ట్రమంతా జలసవ్వడులు కూడా త్వరలోనే ఖాయంగా చూస్తామన్నారు. వరికపూడిశెల, పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసుకునే సదవకాశం వచ్చింద న్నారు. రాష్ట్ర ప్రజలు అందించిన అద్భుత విజయంతో కేంద్రంలో తెలుగు దేశం పార్టీ, చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించే అవకాశం రావడం ఈ కలల సాకారానికి ఉపకరించనుందన్నారు. కేంద్రంలో మరో సారి చంద్రబాబు కింగ్ మేకర్ పాత్రను రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకుం టామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రజాపాలన వేదికలుగా మార్చు తామని తెలిపారు.

శివాలయంలో లీలావతి ప్రత్యేక పూజలు

వినుకొండ టౌన్, జూన్ 7: జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా పట్టణంలోని బాల గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాల యంలో శుక్రవారం జీవీ ఆంజనే యులు సతీమణితో పాటు తెలుగు దేశం పార్టీ మహిళ నాయకులు, కార్యక్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. గంగా పార్వతి అమ్మవారితో పాటు, రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వ హించారు. అనంతరం జీవీ ఆంజనే యులు ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా 101 కొబ్బరికా యలుకొట్టి మొక్కులు తీర్చు కున్నారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందచేశారు.



రామలింగేశ్వరస్వామి దేవాలయంలో
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న
ఆంజనేయులు సతీమణి లీలావతి

విగ్రహాన్ని తగలపెట్టేందుకు యత్నం

వినుకొండ టౌన్, జూన్ 7: గోనుగుం ట్లవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి లోని కోటప్పనగర్‌లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తండ్రి, మాజీ సర్పంచి మక్కెన చినరామయ్య విగ్ర హాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గురు వారం అర్ధరాత్రి తగలపెట్టేందుకు విఫల యత్నం చేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు విగ్రహానికి చీర కట్టి, పెట్రోల్‌పోసి నిప్పు అంటించబోయారని, పెట్రోల్ తాకిడికి మంటలు ఒక్కసారిగి పైకి లేవడంతో విగ్రహాన్ని తగలపెట్టేం దుకు కట్టిన చీర కిందపడింది. ఈ నేపథ్యంలో విగ్రహం తలపైభాగం, కాళ్ల వద్ద మంటలతో విగ్రహానికి మసికమ్ము కుంది. సమాచారం తెలుసుకున్న మక్కెన స్వగ్రామాకి చేరుకుని జరిగిన సంఘటపై విచారం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసు లకు సమాచారం అందించారు. గ్రామ స్థులు, చిన్నరామయ్య అభిమానులు వెంటనే విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి నివాళులర్పించారు. దుండగులను వెంటనే గుర్తించి శిక్షించా లని పోలీసులను డిమాండ్ చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి గ్రామంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిసారించారు



కోటప్పనగర్‌లోని మాజీ సర్పంచి
చిన్న రామయ్య విగ్రహం

15న మోడల్ స్కూలు ప్రవేశ పరీక్ష

రెంటచింతల, జూన్ 7: జెట్టిపాలెం గ్రామంలోని మోడల్ స్కూల్‌లో వివిధ తరగతుల్లో చేరడానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 15న నిర్వ హించనున్నట్లు ప్రిన్సిపాల్ కే.పాపయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 6వ తరగతిలో 35సీట్లు, 7వ తరగతిలో 40, 8వ తరగతిలో 25, 9వ తరగతిలో 35సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40, సెకండ్ ఇయర్లో 25 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 14వ తేదీలోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేయవచ్చన్నారు.

లక్ష్మీసమేత శనీశ్వరస్వామి తృతీయ వార్షికోత్సవం

వినుకొండ, జూన్ 7: మండలంలోని చెక్కవాగు సమీపంలోని లక్ష్మీ సమేత శ్రీశనీశ్వరస్వామి తృతీయ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు శుక్రవారం నుంచి ప్రారంభించినట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, అర్చ కులు జానపాటి పరమేశ్వరరావు తెలిపారు. మూడురోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గణపతి పూజ, నవగ్రహల మండపారాధన, నవ గ్రహ దేవతుల షాడోపచార పూజలు, శ్రీచక్రనవ వర్ణ పూజ, శ్రీచక్రఅభి షేకం, శ్రీలలితా సహస్ర అర్చక కుంకమ పూజలతో పాటు, వివిధ హోమం పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూరాకుల రాము, రేవెళ్ళ శ్రీనివాసరావు, పేరూర సాయి కుమార్, ప్రసాద్, మల్లికార్జున, శ్రీకాంత్, లక్ష్మయ్య పాల్గొని భక్తులకు సేవా కార్యక్రమాలు చేపట్టారు.



వార్షికోత్సం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పొలంలోని పొగాకు బేళ్ళు చోరీ

కృష్ణాపురం (శావల్యాపురం) జూన్ 7: పొలంలో నిల్వ ఉంచిన పొగాకు బేళ్ళు గుర్తుతెలియని వ్యక్తులు చోరీచేసిన సంఘటన మండలంలోని పోట్లూరు పంచాయతీ పరిధిలోని కృష్ణాపురంలో గురువారం రాత్రి జరి గింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు కృష్ణాపురం గ్రామానికి చెందిన గడిపూడి ప్రసాద్ తన పొలంలో పొగాకు పంటను కోసి ఎండబె ట్టిన తర్వాత మండివేసి నిల్వ ఉంచాడు. గుర్తు తెలియని వ్యక్తులు గురు వారంరాత్రి ప్రసాద్ నిల్వఉంచిన సుమారు ఆరుక్వింటాళ్ళ పొగాకు బేళ్ళను అపహరించారు. శుక్రవారం ఉదయాన్నే పొలానికి వెళ్ళిన ప్రసాద్‌కు పొగాకు బేళ్ళు కనిపించక పోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి పొగాకు బేళ్ళు తీసుకెళ్ళినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పొగాకు బేళ్ళ చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశా మని బాధితులు తెలిపారు. చోరీకి గురైన పొగాకు బేళ్ళ విలువ సుమారు రూ.లక్షవరకు ఉంటుందని బాధితులు వాపోయారు.

తూనికలు, కొలతలశాఖ అధికారుల తనిఖీలు

యడ్లపాడు, జూన్ 7: పల్నాడు జిల్లా తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పె క్టర్ శివశంకర్ గురువారం యడ్లపాడు మండలం కొండవీడు, నాదెండ్ల మండలం సంక్రాంత్రిపాడు గ్రామాల్లో పర్యటించి పలు దుకాణాల్లో తని ఖీలు నిర్వహించారు. కొండవీడులోని మూడు మాంసం దుకాణాల్లో ప్రామాణిక ముద్రలు లేని తూకం రాళ్ళను గుర్తించారు. అనంతరం సమీ పంలోని చిల్లర దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. శీతలపానీయాలను ఎంఆర్‌పీ కన్నా అధిక ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. సంకురాత్రిపా డులోని మూడు దుకాణాల్లో నిర్వహించిన తనిఖీలలో కూడా తూకం రాళ్ళలో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. తూకం రాళ్ళలో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ వాటినే ఉపయోగిస్తూ వినియోగదారులను మోసగిస్తున్న ఆయా దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎరువులు, విత్తన దుకాణాల్లో ఏడీఏ తనిఖీ

నరసరావుపేట రూరల్, జూన్ 7: పట్టణంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను వ్యవసాయ శాఖ ఏడీఏ పి. మస్తానమ్మ తనిఖీ చేపట్టారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేప థ్యంలో రైతులు విత్త నాలు కొనుగోలు చేసే సమయంలో తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని రైతులకు ఎరువులు, విత్తనాలు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఏడీఏ మస్తానమ్మ తెలిపారు. ఆయా దుకాణాలలో విత్తనాలు, ఎరువుల కంపెనీల పేర్లు, బ్యాచ్ నెంబర్లు పరిశీలించారు.



నరసరావుపేట పట్టణంలో ఎరువులు, విత్తనాల
దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న ఏడీఏ మస్తానమ్మ

మతిస్థిమితం లేని మహిళకు

పోలీసుల ఆపన్నహస్తం

దాచేపల్లి, జూన్ 7: నిత్యం రద్దీగా ఉండే రాష్ట్ర రహదారి దాచేపల్లిలోని కారంపూడి రోడ్డువద్ద శరీరంపై వస్త్రాలు లేకుండా పడివున్న మతి స్థిమి తంలేని మహిళను మహిళా పోలీసులు ఆదుకున్నారు. శుక్రవారం దాచే పల్లి నగర పంచాయతీ పరిధిలోని కారంపూడి రోడ్డు వద్ద 50 సంవత్సరాల వయసు కలిగిన మహిళ శరీరంపై ఎటువంటి దుస్తులు లేకుండా బహి రంగంగా రోడ్డు డివైడర్‌పై పడుకొని వుంది. ఈలోగా అటువైపు వెళ్తున్న మహిళా పోలీసులు గమనించి తక్షణమే స్పందించి ఇంటికి వెళ్లి దుస్తులు తెచ్చి ఆ మహిళకు ధరింపచేశారు. అనంతరం పక్కనే ఆలయంలో ఉండే వ్యక్తులకు ఆ మహిళను అప్పగించి ఆమె సంరక్షణకు తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మస్తాన్‌బీవి క్షోరియాలను సీఐ సురేంద్రబాబు, ఎస్ఐ శివనాగరాజు, మహిళా ఎస్ఐ సంధ్యారాణిలు అభినందించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట, జూన్ 7: చిలకలూరిపేట పట్టణం, మండలం, నాదెండ్ల మండ లంలోని పలుచోట్ల శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ డీఈఈ ఆర్ అశోక్ కుమార్ శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేయాల్సి వస్తుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. పట్ట ణంలోని టౌన్-1 పరిధిలో ఉన్న పాటిమీద జాగుపాలెం, చీరాల రోడ్డు, టౌన్-2 పరిధిలోని బొందిలిపాలెం, సుభానీనగర్, రాగన్నపాలెం ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేస్తారని తెలిపారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి, పసుమర్రు, మద్ది రాల, ఎడవల్లి, బొప్పూడి, సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కూడా సరఫరా ఉండ దని పేర్కొన్నారు. నాదెండ్ల మండలంలోని గణపవరం, నాదెండ్ల, గొరిజవోలు, సంక్రాంతిపాడు, జంగాలపల్లి, అమీన్‌సాహెబ్‌పాలెం, చిరుమామిళ్ళ, ఏలూరు రోడ్డు, కనపర్రు, ఎంఎల్ కంపెనీ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

● బొల్లాపల్లి, జూన్ 7: మండలంలోని బొల్లాపల్లి, రేమిడిచర్ల సెక్షన్‌ల పరిధి లోని అన్ని సబ్ స్టేషన్‌లలో రెండో శనివారం మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని, దీన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

కారుచోలలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

● ఇద్దరికి గాయాలు

యడ్లపాడు, జూన్ 7: కౌలు నగదు పంపిణీకి సంబంధించి తలెత్తిన వివాదంలో ఇరువర్గాలు ఘర్షణపడగా ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు మండలం కారుచోల ఎస్సీ కాలనీలోని చర్చికి సంబంధించి చెరువు భూములు ఉన్నాయి. సదరు భూములకు ఏటా కౌలు హక్కుల వేలం నిర్వహిస్తుంటారు. కాలనీకి చెందిన వారే హక్కులు దక్కించుకుని సాగుచేసుకుం టారు. ప్రతిఏటా నిర్వహించిన విధంగా ఈ ఏడాది కూడా కౌలు హక్కులు వేలం నిర్వహించారు. వచ్చిన నగదును పంచుకునే విషయంలో గురువారం చర్చి సమీ పంలో వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసి మద్దూరి పౌలు, తలతోటి దావీదులు గాయపడ్డారు. వీరిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. తిరిగి ఘర్షణలు తలెత్తకుండా గ్రామంలో పోలీసు పికెట్‌ను ఏర్పాటుచేశారు. కాగా ఘటనకు సంబంధించి గాయపడిన వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగభూషణం, యోహానుబాబు, ఏసోబు, పున్నారావు, శౌరిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

బాలాత్రిపురసుందరీదేవికి మొక్కుబడులు చెల్లింపు

బొందిలిపాలెం(శావల్యాపురం) జూన్ 7: సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా శావల్యాపురం మండలం బొందిలిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒత్తుల వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా త్రిపురాంతకంలోని బాలత్రిపురసుందరీ దేవి దేవాలయంలో శుక్రవారం మొక్కుబడులు తీర్చుకొన్నారు. బాలత్రిపురసుందరీ దేవికి అర్చనలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి దేవా లయంలో టెంకాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకొన్నారు. ఒత్తుల మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్ భారీవిజయం సాధించడం, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అత్యధిక మెజారిటీలతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. కూటమి గెలుపుతో రాష్ట్రానికి పునర్ వైభవం రానుందని, చంద్రబాబు తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సుపరిపాలన అందుతుందన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఒత్తుల

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

నాదెండ్ల, జూన్ 7: మండలంలోని గణపవరం గ్రామ పరిధిలోని జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యడ్లపాడు గ్రామానికి చెందిన కోడిరెక్క మహేష్ గురువారం రాత్రి మృతిచెందాడు. ఎస్ఐ బాలరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కోడిరెక్క మహేష్ జూన్ 1వ తేదీన చిలకలూరిపేట నుంచి యడ్లపాడు వెళ్తున్నాడు. అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో గణపవరం గ్రామ పరిధిలో ఉన్న కొత్త మార్కెట్ యార్డు ఎదురు ఉన్న డొంక రోడ్డు సమీపంలోని గుర్తు తెలి యని వాహనం అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన మహేష్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురవారం రాత్రి మృతిచెందారు. తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పెద్దలు

గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

శావల్యాపురం, జూన్ 7: శావల్యాపురం సెంటర్లోని శాఖాగ్రంథాలయంలో మూడు వారాలపాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగి సింది. ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి గంగవరపు అర్జున్ ఆధ్వర్యంలో వివిధ అంశా లలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామపెద్దల చేతులమీ దుగా బహుమతులు అందజేశారు. శ్రీరామపబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కేవీఆర్ మోహన్‌చంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందింపజేసేందుకు గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని, విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకునేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంచేందుకు, వెనుకబడిన తరగతుల్లో పురోగతి సాధించేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు పద్మనాభుని హనుమంతరావు, చెన్ను బాబు, సిబ్బంది శ్రీరాములు పాల్గొన్నారు.

బొల్లాపల్లి శాఖా గ్రంథాలయంలో..

బొల్లాపల్లి, జూన్ 7: స్థానిక మండల కేంద్రమైన బొల్లాపల్లి శాఖా గ్రంథాల యంలో వేసవి శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రామావత్ సేవా నాయక్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థుల మానసిక ఉనరుత్తేజానికి ఉపయోగ పడుతుందన్నారు. దీంతో పాటు క్రమశిక్షణ, గ్రంథాలయ ఆవశ్యకత, విద్యార్థులకు అవసరమైన వివిధ రకా లైన పుస్తకాలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ సభ్యు లుగా చేరాలన్నారు. ప్రతి ఆదివారం చదవటం, మాకిష్టం గురించి విద్యార్థులకు వివరించారు. వేసవి విద్యా శిబిరం ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

శావల్యాపురం, జూన్ 7: రైతులు పొలాలలో చల్లుకునేందుకు ప్రభుత్వం రాయి తీలపై అందించే పచ్చిరొట్ట విత్తనాలు మండలంలోని 11 రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి పల్లపోతు ప్రవీణ్ శుక్ర వారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జనుములు, జీలుగలు కేజీ ధర రూ.88 ఉండగా 50శాతం ప్రభుత్వ రాయితీపోను రూ.44లకు అందిస్తున్నామని, పిల్లిపెస రలు కేజీ ధర రూ.134 ఉండగా 50శాతం ప్రభుత్వ రాయితీపోను రూ.67లకు అందిస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులు పొలా లలో పచ్చిరొట్ట విత్తనాలు చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ కార్బనం, పోషక విలువలు పెరుగుతాయని, తద్వారా సాగుచేసిన పంటలలో దిగుబడులు పెరుగు తాయన్నారు. కాబట్టి ప్రభుత్వం రాయితీలపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు కావలసిన రైతులు వీఏఏలను సంప్రదించాలన్నారు.